APTEL /26/A1193

నేటి
# శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక


చదవండి..... చదివించండి....




ప్రతిక్షణం... ప్రజల కోసం...
www.netishubhodaya.com
96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి : 1 సంచిక : 192 సంపాదకులు : గొంగూర శ్రీనివాసరావు పేజీలు : 8 బుధవారం 2 సెప్టెంబర్ 2026 వెల : 05/-

## బటన్ నొక్కడం కాదు.. ఇంటింటికీ వెళ్లి
# పెన్షన్లు ఇస్తున్నాం

- మొగల్తూరులో చంద్రబాబు సభ
- పేదల ఆర్థిక సాధికారతే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వెల్లడి
- మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ, డ్వాక్రా సంఘాలకు ప్రోత్సాహం అందిస్తామని హామీ
- నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడమే తన ఆశయమని స్పష్టీకరణ
- పెట్టుబడులను ఆకర్షించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని భరోసా



మొగల్తూరు, సెప్టెంబర్ 1 : "గత పాలకులు బటన్ నొక్కి చేతులు దులుపుకొన్నారు. రోడ్ల నిండా గుంతలు పెట్టారు. కానీ మేం అలా కాదు.. ప్రతి అవ్వాతాత ఇంటికి వచ్చి వారికి గౌరవంగా పెన్షన్ అందిస్తున్నాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. పేదల ఆర్థిక సాధికారతే లక్ష్యంగా తమ ప్రభుత్వం సంక్షేమం,అభివృద్ధి, సుపరిపాలన అనే మూడు సూత్రాలతో ముందుకు సాగుతోందని ఆయన పునరుద్ఘాటించారు. పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం నియోజకవర్గం లోని మొగల్తూరులో మంగళవారం నిర్వహించిన 'పేదలసేవలో ప్రజా వేదిక' కార్య క్రమంలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీని ఆయన ప్రారంభించి ప్రసంగించారు. గత ప్రభుత్వ హయాంలో పెన్షన్ల కోసం వృద్ధులు,

2 లో

## ఏపీ మహిళలకు చంద్రబాబు గుడ్ న్యూస్
# ఏపీ బస్సుల్లోనూ ఉచిత ప్రయాణం

- త్వరలో ఏసీ బస్సుల్లోనూ ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని ప్రకటన
- సంక్షేమంతో పాటు అభివృద్ధే తమ ప్రభుత్వ విధానమని స్పష్టం
- మెగా డీఎస్సీని అడ్డుకునేందుకు వైసీపీ 350 కేసులు వేసిందని విమర్శ
- ఇప్పటి వరకు పింఛన్ల రూపంలో రూ.73,000 కోట్లు అందించామని వెల్లడి



సెప్టెంబర్ 1 : ఆంధ్రప్రదేశ్ మహిళలకు ముఖ్యమంత్రి చంద్రబాబు తీపి కబురు అందించారు. రాష్ట్రంలో త్వరలో పెద్ద ఎత్తున అందుబాటులోకి రానున్న ఏసీ బస్సుల్లోనూ మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నట్లు ఆయన వెల్లడించారు. మొగల్తూరులో నిర్వహించిన 'ఎన్టీఆర్ భరోసా' సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ముఖ్యమంత్రి ఈ కీలక ప్రకటన చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రం వేగంగా అభివృద్ధి పథంలో పయనిస్తోందని పేర్కొన్నారు. సంక్షేమంతో కూడిన అభివృద్ధే తమ ప్రభుత్వ విధానమని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటివరకు పింఛన్ల రూపంలోనే ప్రజలకు రూ. 73,000 కోట్లు అందించినట్లు గుర్తుచేశారు. మహిళలు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, వారి కష్టాలను తీర్చేందుకే 'దీపం' పథకాన్ని తీసుకువచ్చామని వివరించారు. ఇదే సమయంలో గత వైసీపీ ప్రభుత్వంపై ఆయన తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మెగా డీఎస్సీని అడ్డుకోవాలనే లక్ష్యంతో ఏకంగా 350 కేసులు వేశారని ఆరోపించారు. ఎన్ని కుట్రలు పన్నినా రాష్ట్రంలో అభివృద్ధిని ఆపలేరని హితవు పలికారు. కేవలం ప్రజల ప్రయోజనాల కోసమే కూటమి పార్టీలు ఏకమయ్యాయని, ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ప్రభుత్వం బాధ్యతాయుతంగా ముందుకు సాగుతోందని చంద్రబాబు పునరుద్ఘాటించారు.

## రైతు ఇంటికి సీఎం విజయ్.. బామ్మకు సర్‌ప్రైజ్ గిఫ్ట్

- సేలం జిల్లాలో తమిళనాడు సీఎం విజయ్ పర్యటన
- రైతు ఇంట్లో ఆకస్మికంగా ఆగిన ముఖ్యమంత్రి
- సీఎంను చూసి ఆనందంతో ఉబ్బితబ్బిబ్బైన బామ్మ
- తన కళ్లజోడును బామ్మకు బహుమతిగా ఇచ్చిన విజయ్



2 లో

## గోదావరి తీర గ్రామాలకు మరో రూ.100 కోట్లు మంజూరు చేయించిన పవన్ కల్యాణ్



అమరావతి, సెప్టెంబర్ 1 : దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలు.. దేశ అభివృద్ధి గ్రామాల అభివృద్ధితోనే సాధ్యమవుతుందన్న గాంధీజీ మాటలను ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి చేతల్లో చూపిస్తున్నారు. గోదావరి తీర ప్రాంతంలోని గ్రామాలను అభివృద్ధి చేయడానికి ఇప్పటికే ఏపీపీసీబీ ద్వారా రూ. 100 కోట్ల నిధులను మంజూరు చేయించిన పవన్.. ఇప్పుడు మరో రూ. 100 కోట్ల నిధులను మంజూరు చేయించారు.

ఈ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను కల్పించనున్నారు. మొత్తం నిధులలో రూ. 90 కోట్ల నిధులను పంచాయతీరాజ్ శాఖ మంజూరు చేయగా, రూ. 10 కోట్లను ఆర్‌డబ్ల్యూఎస్ నుంచి మంజూరు చేయించారు. ఈ నిధులను గోదావరి తీర ప్రాంతంలోని ఏడు నియోజకవర్గాల అభివృద్ధికి కేటాయించనున్నారు. మొత్తం రూ. 100 కోట్లలో గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి రూ. 90 కోట్లను కేటాయించనున్నట్లు ఉపముఖ్యమంత్రి పవన్ తెలిపారు. మిగిలిన రూ. 10 కోట్లలతో గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సదుపాయాలను కల్పిస్తామని ఆయన తెలిపారు.

## హైదరాబాద్‌కు ప్రపంచ స్థాయి యూనివర్సిటీలు..

♦ ఇక ఇక్కడే గ్లోబల్ విద్య!

- హైదరాబాద్‌లో లండన్, నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీల క్యాంపస్‌లు
- భారత్‌లో తొలిసారిగా హైదరాబాద్‌లోనే వాటి ఏర్పాటు
- గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా మార్చే దిశగా తెలంగాణ ప్రభుత్వ చర్యలు
- హార్వర్డ్ వర్సిటీ సైతం కోర్సులు అందించేందుకు ఆసక్తి
- సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన ఫలితంగా కుదిరిన ఒప్పందాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 1 : హైదరాబాద్ నగరం గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా ఎదిగే క్రమంలో మరో కీలక మైలురాయిని అధిగమించింది. బ్రిటన్‌కు చెందిన



2 లో

## ఏపీ పన్నుల రాబడిలో భారీ వృద్ధి..

### ఆగస్టులో 18.05 శాతం పెరిగిన ఆదాయం

అమరావతి, సెప్టెంబర్ 1 : ఆంధ్రప్రదేశ్ పన్నుల రాబడిలో గణనీయమైన వృద్ధి నమోదైంది. ఈ ఏడాది ఆగస్టు నెలలో రాష్ట్ర పన్నుల ఆదాయం 18.05 శాతం పెరిగినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. గత ఏడాది ఆగస్టులో రూ. 21,558.09 కోట్లుగా ఉన్న పన్నుల రాబడి.. ఈ ఏడాది ఆగస్టులో రూ. 25,449.80 కోట్లకు చేరింది. గతేడాదితో పోలిస్తే ఈ ఆగస్టులో పన్నుల రాబడిలో రూ. 485.41 కోట్ల అదనపు ఆదాయం సమకూరినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. పన్నుల రాబడితో పాటు నికర వసూళ్లలోనూ దాదాపు 18 శాతం వృద్ధి నమోదైనట్లు పేర్కొన్నాయి. దీంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి పన్నుల వసూళ్లు మరింత బలాన్ని చేకూరుస్తున్నాయని

మిగతా 2లో...

# రైతు ఇంటికి సీఎం విజయ్.. బామ్మకు సర్‌ప్రైజ్ గిఫ్ట్

తమిళనాడు, సెప్టెంబర్ 1 : తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ తన పర్యటనలో ఒక రైతు కుటుంబానికి అనూహ్య రీతిలో ఆశ్చర్యాన్ని కలిగించారు. మంగళవారం సేలం జిల్లాలో పర్యటించిన ఆయన, ఒక గ్రామంలో ఆకస్మికంగా ఆగి స్థానిక ప్రజలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఒక వృద్ధురాలు చూపిన ఆత్మీయతకు ముగ్ధుడైన ఆయన, తాను ధరించిన కళ్లజోడును ఆమెకు బహుమతిగా అందించి అందరినీ ఆశ్చర్యపరిచారు.

సేలం జిల్లాలోని మెట్టూరు డ్యామ్ గేట్లను తెరిచి, సాగునీటిని విడుదల చేసే క్రమంలో ముఖ్యమంత్రి విజయ్ అక్కడికి చేరుకున్నారు. కార్యక్రమం ముగించుకుని చెన్నైకి తిరుగుప్రయాణమైన ఆయన, మార్గమధ్యలోని చిన్నకావూరు గ్రామం వద్ద తన కాన్వాయ్‌ను నిలిపివేశారు. నేరుగా రామస్వామి అనే రైతు నివాసానికి వెళ్లి ఆ కుటుంబ సభ్యులను పలకరించారు. ముఖ్యమంత్రి స్వయంగా తమ ఇంటికి రావడంతో ఆ కుటుంబ సభ్యులు, గ్రామస్థులు హర్షాతిరేకలు వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఒక వృద్ధురాలు ముఖ్యమంత్రిని చూడగానే అమితానందానికి లోనయ్యారు. ఆత్మీయంగా ఆయన్ను ఆలింగనం చేసుకుని, చేతిని గట్టిగా పట్టుకుని తన అనురాగాన్ని చాటుకున్నారు. అనంతరం తన పెరట్లోని తోటను ఆయనకు చూపించారు. ఆమె అభిమానానికి చలించిన విజయ్, తక్షణమే తాను ధరించిన కళ్లజోడును తీసి ఆమెకు బహుమతిగా ఇచ్చారు. ఆ తర్వాత గ్రామంలోని వృద్ధులకు చీరలు, పంచెలు పంపిణీ చేసి అక్కడి నుంచి నిష్క్రమించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# హైదరాబాద్‌కు ప్రపంచ స్థాయి యూనివర్సిటీలు.. ఇక ఇక్కడే గ్లోబల్ విద్య!

ప్రతిష్ఠాత్మక 'యూనివర్సిటీ ఆఫ్ లండన్', అమెరికాలోని బోస్టన్‌కు చెందిన 'నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ' తమ ఆఫ్‌షోర్ క్యాంపస్‌లను హైదరాబాద్‌లో నెలకొల్పనున్నాయి. ఈ రెండు అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు భారత్‌లో తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేయడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందం బ్రిటన్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. అయితే, రేవంత్ అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వకపోవడంతో, అధికారుల బృందం అగ్రరాజ్యంలో పర్యటించింది. ఈ పర్యటనల్లో భాగంగా నిర్వహించిన ఉన్నత స్థాయి చర్చలు సఫలీకృతం కావడంతో, ఈ ప్రఖ్యాత విద్యాసంస్థలు హైదరాబాద్‌లో తమ కార్యకలాపాలను ప్రారంభించేందుకు అంగీకరించాయి. వీటితో పాటు, ప్రపంచ ప్రఖ్యాత హార్వర్డ్ విశ్వవిద్యాలయం సైతం తెలంగాణలో స్వల్పకాలిక 'ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌లు', విభిన్న కోర్సులను అందించేందుకు ఆసక్తి కనబరిచినట్లు ప్రభుత్వం పేర్కొంది. ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వంటి అగ్రశ్రేణి విద్యాసంస్థలతో జరిపిన చర్చలు కూడా ఫలవంతమయ్యాయి. ఈ పరిణామంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ స్థాయి విద్యాసంస్థలు తెలంగాణతో భాగస్వామ్యం కావడం రాష్ట్రానికి గర్వకారణమని ఆయన కొనియాడారు. నైపుణ్యాభివృద్ధి, క్రీడలు, విద్యపై ప్రత్యేక దృష్టి సారించి, రాష్ట్ర యువత విదేశాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా హైదరాబాద్?లోనే అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను పొందేలా చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. నూతన జాతీయ విద్యా విధానం కింద విదేశీ వర్సిటీలకు లభించిన వెసులుబాటును వినియోగించుకుంటూ, ఉన్నత విద్యా రంగంలో హైదరాబాద్ తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుంటోంది.

# బటన్ నొక్కడం కాదు.. ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు ఇస్తున్నాం

దివ్యాంగులు గంటల తరబడి క్యూలైన్లలో నిలబడాల్సిన దుస్థితి ఉండేదని, తమ ప్రభుత్వం ఆ విధానానికి స్వస్తి పలికిందని చంద్రబాబు అన్నారు. వాలంటీర్ వ్యవస్థను దుర్వినియోగం చేసిన గత పాలకుల తీరును ఆయన తప్పుబట్టారు. ఇప్పుడు తాము నేరుగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి, పెంచిన పెన్షన్లను అందిస్తూ వారి ఆత్మగౌరవాన్ని నిలబెడుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా తన రాజకీయ ప్రస్థానాన్ని గుర్తుచేసుకున్న చంద్రబాబు, 31 ఏళ్ల క్రితం ఇదే రోజు (సెప్టెంబరు 1) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణస్వీకారం చేశానని, అప్పటి నుంచి ప్రజా చైతన్యం, ప్రజా భాగస్వామ్యమే ధ్యేయంగా పనిచేస్తున్నానని తెలిపారు. ఇప్పటివరకు పెన్షన్ల రూపంలో రూ.73,507 కోట్లు అందించామని, గత రెండేళ్లలో సంక్షేమ పథకాల కోసం రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు చేశామని వివరించారు.

మహిళా సాధికారత నుంచి సామాజిక న్యాయం వరకు

మహిళా సాధికారతకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని చంద్రబాబు అన్నారు. పొదుపు ఉద్యమానికి శ్రీకారం చుట్టిన డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలను ఆర్థికంగా నిలబెట్టామని, ఇప్పుడు 'దీపం-2.0' పథకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించి వారిని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతున్నామని చెప్పారు. గత ఏడాది లక్ష మంది డ్వాక్రా మహిళలు ఎంఎస్ఎంఈలుగా ఎదిగారని, ఈ లక్ష్యాన్ని మరింత పెంచుతామని, వారు తయారు చేసే ఉత్పత్తులకు 'స్వయం' బ్రాండ్‌తో మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అలాగే 'స్త్రీశక్తి' కార్యక్రమం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించి వారిపై ఆర్థిక భారం తగ్గించామని అన్నారు. సంక్షేమం అంటే కేవలం డబ్బులు పంచడం కాదని, అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధిలోకి తీసుకురావడమేనని సీఎం పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల్లో ఇంకా ఉన్న వెనుకబాటుతనాన్ని రూపుమాపేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా వడ్డెర్లకు మైనింగ్‌లో, గీత కార్మికులకు మద్యం దుకాణాల్లో రిజర్వేషన్లు కల్పించామని, మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని, దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఎస్సీ వర్గీకరణను అమలు చేసి సామాజిక న్యాయం చేశామని గుర్తుచేశారు.

అభివృద్ధి, సాంకేతికతతో నవశకం

నదుల అనుసంధానంతో రాష్ట్రంలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా కరవు నేలకు కృష్ణా జలాలు అందించామని, శ్రీశైలం నుంచి మార్కాపురం వరకు నీళ్లు పారించడం తన జీవితంలో ఎనలేని ఆనందాన్ని ఇచ్చిందన్నారు. రేపు గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు తరలించబోతున్నామని, గోదావరి నీటిని అనకాపల్లి, విశాఖ మీదుగా వంశధార వరకు తీసుకెళ్తామని ప్రకటించారు. గత పాలకులు పరిశ్రమలను తరిమేసి యువత భవిష్యత్తును అంధకారం చేశారని విమర్శించారు. తమ ప్రభుత్వం పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షిస్తోందని, విద్యుత్ సంస్థలను సమర్థంగా నిర్వహిస్తూ 'ట్రూ డౌన్' ద్వారా ఛార్జీల భారాన్ని తగ్గించామని తెలిపారు. ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్‌ను కేవలం రూ.1.5కే అందిస్తున్నామని, ప్రపంచ మార్కెట్లో ఏపీ ఆక్వా ఉత్పత్తులను అగ్రస్థానంలో నిలుపుతామని అన్నారు. ప్రజా పాలనలో సాంకేతికతను విరివిగా ఉపయోగిస్తామని, ఏఐ ట్యూటర్, ఏఐ డాక్టర్ వంటి వ్యవస్థలను ప్రజలకు అందుబాటులోకి తెస్తామని, 1.60 కోట్ల కుటుంబాలకు ఆన్‌లైన్‌లోనే ప్రభుత్వ సేవలు అందించే వ్యవస్థను రూపొందిస్తామని వెల్లడించారు. నర్సాపురం అభివృద్ధికి ఆక్వా కల్చర్ యూనివర్సిటీ, డంప్ యార్డు, డెల్టా ఆధునికీకరణ పనులు చేపడతామని హామీ ఇచ్చారు.

ఏకగ్రీవాలు వద్దనడం వారి ఓటమి భయానికి నిదర్శనం

రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఎన్డీఏ కూటమిదే విజయమని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. ఓటమి భయంతోనే 'గొడ్డలి పార్టీ' స్థానిక సంస్థల ఎన్నికలు జరగకుండా అడ్డుకునేందుకు కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఏకగ్రీవాలను వద్దనడం వారి ఓటమి భయానికి నిదర్శనమని, గతంలో ప్రభుత్వాలే ఏకగ్రీవాలను ప్రోత్సహించాయని గుర్తుచేశారు. ఆయారాం-గయారాంలను అరికట్టేందుకు మేయర్, చైర్మన్ ఎన్నికలను ప్రత్యక్ష పద్ధతిలో పెట్టామని తెలిపారు. బీసీ రిజర్వేషన్లను కూడా తగ్గించి ఆ వర్గాలకు అన్యాయం చేశారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవికుమార్, ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు, కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, విప్ బొలిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ పన్నుల రాబడిలో భారీ వృద్ధి..

అధికారులు భావిస్తున్నారు. వాణిజ్య పన్నుల శాఖలో చేపట్టిన సాంకేతిక సంస్కరణలు, ఆధునిక విధానాలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యంగా పన్ను ఎగవేతలను గుర్తించడం, అనుమానాస్పద లావాదేవీలను పరిశీలించడం కోసం వాణిజ్య పన్నుల శాఖలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) ఆధారిత స్క్రూటినీ విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది.

# పుట్టపర్తి చిత్రావతిని పరిశుభ్రంగా ఉంచుదాం

- మురుగుతో ప్రాణికోటికి ముప్పు
- చిత్రావతి పారిశుధ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం పెద్దపీట
- రూ.50 లక్షలతో మురుగునీటి శుద్ధి కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు



అనంత పురం బ్యూరో సెప్టెంబర్ 1 నేటి శుభోదయ : పుట్టపర్తి పట్టణంలోని చిత్రావతి నది పరివాహక ప్రాంతాన్ని పరిశుభ్రంగా, అత్యంత సుందరంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. పుట్టపర్తి మునిసిపాలిటి పరిధిలోని కర్ణాటక నాగేపల్లి బ్రిడ్జి వద్ద చిత్రావతి నది పరివాహక ప్రాంతంలో చేపడుతున్న సుందరీకరణ, పారిశుధ్య పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మంగళవారం ఇరిగేషన్, మున్సిపల్ అధికారులతో పరిశీలించారు. ఈ సందర్భంగా చిత్రావతి నదిలో క్లీనింగ్ పనులను ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, మాజీ మంత్రి జేసిబి తో తొలగించే పనులను ప్రారంభించారు. చిత్రావతి నదిలో చెత్తాచెదారం పేరుకుపోకుండా నిరంతరం పారిశుధ్య చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆదేశించారు. నదిలోకి మురుగునీరు చేరకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. చిత్రావతి నది పరివాహక ప్రాంతంలో రూ.50 లక్షల అంచనా వ్యయంతో మురుగునీటి శుద్ధి కేంద్రం (ఎస్టీపీ) ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మురుగునీటిని శుద్ధి చేసి పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఇప్పటికే పుట్టపర్తి మున్సిపాలిటీలో మూడు మురుగు శుద్ధి కేంద్రాలు ఉన్నప్పటికీ ఇవి ఏవీ పనిచేయడం లేదన్నారు. తక్షణం ఒకటి పనిచేసేలా వాటికి రూ.50 లక్షలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపితే అవి మంజూరు అయిన వెంటనే టెండర్ల ప్రక్రియ ప్రారంభించి మురుగు వ్యవస్థ నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని కోరారు. పాడైన మురుగు శుద్ధి కేంద్రాలు త్వరగా మరమ్మతులు చేపట్టే విధంగా ప్రభుత్వానికి తగిన నివేదికలు పంపాలని సూచించారు.

**పుట్టపర్తిని సుందర పట్టణంగా తీర్చిదిద్దాలి**

పుట్టపర్తి మున్సిపాలిటీని రాష్ట్రంలోనే అత్యంత సుందరమైన, పరిశుభ్రమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అన్నారు. చిత్రావతి పరివాహక ప్రాంతంలో సుందరీకరణ పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు. చిత్రావతి నది, పరివాహక ప్రాంతం పర్యాటకులను ఆకర్షించేలా అభివృద్ధి చేయడంతో పాటు, పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. అనంతరం ఇరిగేషన్ శాఖ, మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ సమీక్ష నిర్వహించారు. సుందరీకరణ, పారిశుధ్య పనుల పురోగతి, మురుగునీటి సమస్యలు, మురుగునీటి శుద్ధి కేంద్రం ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలపై అధికారులతో చర్చించారు. చిత్రావతి నదిని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, నదిలో చెత్తాచెదారం వేయకుండా ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సువర్ణ , పబ్లిక్ హెల్త్ డిఈ నరసింహమూర్తి ,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, తహసిల్దార్ సంహిత ,ఇరిగేషన్ డి ఈ గంగాద్రి ,పూల గంగాధర్ జమునబాయి,శివయ్య, టిడిపి నాయకులు బోయ రామాంజనేయులు, రామారావు, లక్ష్మీపతి, గంగాధర్ నాయుడు, సాముకోటి ఆదినారాయణ , బెస్త చలపతి , ఓబులేసు దేవా ,అంబులెన్స్ రమేష్, ఉమాపతి, శ్రీరాములు,సాయి కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిపోతున్న గ్యాంగ్ వార్ సంస్కృతి



ఖమ్మం, సెప్టెంబర్ 1, నేటి శుభోదయ : భద్రాద్రి కొత్తగూడెం ఖమ్మం జిల్లాలలో గ్యాంగ్ వార్ సంస్కృతి విచ్చలవిడిగా మారుతుంది. ముఖ్యంగా సింగరేణి గనులున్న ప్రాంతంలో కొత్తగూడెం ఇల్లందు మణుగూరు సత్తుపల్లి వంటి ఏరియాలలో ఈ గ్యాంగ్ వాసంస్కృతి ఎక్కువవుతుంది ముఖ్యంగా సింగరేణి కాలరీస్ లో గనులలో పని చేసే ఉద్యోగుల ఉద్యోగుల కుమారులు కొందరు ఇటువంటి వారు గ్యాంగులుగా ఏర్పడి ఆదిపత్య పోరు ఎక్కువై ఒకరిపై ఒకరు దాడి చేసుకోవటమే కాకుండా హత్యలకు కూడా పాల్పడుతున్నారు. చిన్నచిన్న ఘర్షణలే చిలికి చిలికి గాలి వానగా మారి పరస్పరదాడులకు కోరుకుంటున్నారు. ఇటీవల మణుగూరులో గ్యాంగ్ వారిలో ఒక వ్యక్తిని దారుణంగా చంపిన సంఘటన ఉదాహరణ. రేపు మాప వివాహం జరుగునున్న తరుణంలో ఇటువంటి సంఘటనలు జరగటం దురదృష్టకరం. గ్యాంగ్ లుగా విచ్చలవిడిగా మద్యం సేవించి మద్యం షాపులపై దాడి చేసిన సంఘటనలు కూడా ఉన్నాయి. చిన్న చిన్న ఘర్షణలకే ఒక హోటల్లో ధ్వంసం చేసిన సంఘటనలు కొన్ని జిల్లాల్లో జరుగుతున్నాయి. మద్యం గంజాయి సేవించి రోడ్లపై పచార్లు చేస్తూ ఇతర వాహనదారులను ఢీకొని వారి పైనే దాడి చేస్తున్న సంఘటనలు కూడా ఉన్నాయి. కొన్ని ఏరియాలలో రాత్రి వేళలో గ్యాంగులుగా నిలబడి ఇబ్బందులకు గురి చేస్తున్న సంఘటనలు ఉన్నాయి. చదువు సంధ్యాలేని కొందరు చదువుకున్న విద్యావంతులను ఉద్యోగాలు చేసే వారిని వివాహం చేసుకొని వారిని హింసించి బాధలు కురిచేసి ఆత్మహత్యలు పాల్పడిన సంఘటన గతంలో భద్రాద్రి కొత్తగూడెంలో వెలుగులో చూసాము. ఈ గ్యాంగులకు ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని అధికార పార్టీ అండదండలు తోపాటు, ఏ పార్టీ వారికి ఆయా పార్టీల లో రక్షణ కవచంగా ఉండడం వల్ల మితిమీరిపోతున్నారు. కొందరు పార్టీని అండదండలు చూసుకొని సెటిల్మెంట్ దండాలలో కూడా గ్యాంగులు తలదొచ్చటం తలనొప్పిగా మారింది. కళాశాలలో సైతం ఏమైనా ఘర్షణలు జరిగితే గ్యాంగ్ వచ్చి విద్యార్థులపై దాడి చేసిన సంఘటనలు కడప గడప చూస్తున్నాం. కాలేజీలో సైతం కొందరు గ్యాంగులుగా ఏర్పడి తన్నుకునే సంఘటనలు చూస్తూ ఉన్నాం కానీ అవి వెలుగులోకి రావడం లేదు. కొన్ని ప్రధాన గ్యాంగులు నిలబడి ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఈ సంస్కృతి పెరగకముందే మొగ్గలోనే తుంచాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. కొత్తగూడెం. మణుగూరు ఇల్లందు సత్తుపల్లి వంటి గనులున్నచోట ఈ గ్యాంగుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది కావున అక్కడ అధికారులు అణిచివేయాల్సిన అవసరం ఎంతైనా ఇప్పటికే చాలావరకు కఠిన చర్యలు చేసుకునేందుకు సంసిద్ధమయ్యారు తీసుకుంటున్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

**- లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్ నగదు అందించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము -అందరి మంచి కోసం కష్టపడుతున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌కు ప్రజలంతా అండగా నిలవాలి -పేదలకు నెలవారీ భరోసా ఎన్టీఆర్ భరోసా పింఛన్-గుడివాడ పట్టణ అభివృద్ధికి రూ.50 కోట్ల నిధులు. -పట్టణంలోని ప్రతి వీధిలో రోడ్ల అభివృద్ధికి ప్రతిపాదనలు**





గుడివాడ, సెప్టెంబర్ 1 నేటి శుభోదయ : పేదల సంక్షేమం, గుడివాడ అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది.. ఇచ్చిన మాట ప్రకారం రూ.4 వేల పింఛన్‌ను ఇంటికే అందిస్తున్నాం.. త్వరలో రూ.50 కోట్లతో గుడివాడలోని ప్రతి వీధిలో రోడ్ల అభివృద్ధి చేపడతాం" అని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.గుడివాడ పట్టణంలోని 8వ వార్డు పెద్ద వీధిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కూటమి నాయకులతో కలిసి లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి పింఛన్ నగదును అందజేశారు. పింఛన్ పంపిణీలో భాగంగా ప్రతి లబ్ధిదారుడిని ఆత్మీయంగా పలకరిస్తూ 'నమస్తే.. బాగున్నారా..' అంటూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. పలువురు లబ్ధిదారులతో ఎమ్మెల్యే రాము సరదాగా మాట్లాడుతూ ఆత్మీయతను పంచుకోవడంతో ఆయా ప్రాంతాల్లో నవ్వులు పూశాయి. అదే సమయంలో తమకు ఉన్న సమస్యలను పలువురు లబ్ధిదారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. మళ్లీ మళ్లీ కూటమి ప్రభుత్వమే అధికారంలోకి రావాలని ఆకాంక్షిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే రాముకు ప్రజలు తమ దీవెనలు అందించారు.ఎన్టీఆర్ భరోసా పింఛన్ ద్వారా పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితరులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రూ.4 వేల పింఛన్‌ను ఇంటి వద్దకే అందిస్తున్నామని తెలిపారు. పింఛన్ కోసం లబ్ధిదారులు ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేకుండా వారి ఇంటి వద్దకే నగదు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ అంటే పేదలకు నెలవారీ భరోసా అని ఎమ్మెల్యే రాము అన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నామని, అవినీతికి తావులేకుండా ప్రతి పైసా నేరుగా లబ్ధిదారుడి చేతికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిరంతరం కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే రాము అన్నారు. వారి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌కు ప్రజలంతా అండగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**గుడివాడ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి**

గుడివాడ పట్టణ అభివృద్ధికి అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు. పట్టణంలోని ప్రతి వీధిలో మెరుగైన రహదారులు ఉండేలా ఇప్పటికే అభివృద్ధి ప్రతిపాదనలు సిద్ధం చేశామని చెప్పారు. త్వరలోనే గుడివాడ పట్టణంలో రోడ్ల అభివృద్ధికి సుమారు రూ.50 కోట్ల నిధులు మంజూరు కానున్నాయని వెల్లడించారు. ప్రజల రోజువారీ ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని రోడ్ల అభివృద్ధి ప్రణాళికను రూపొందించామని ఎమ్మెల్యే తెలిపారు. పట్టణంలోని అవసరమైన ప్రతి ప్రాంతానికి రహదారి సౌకర్యం కల్పించి, ప్రజలు తమ ఇళ్ల నుంచి బయటకు వచ్చినప్పుడు కాళ్లకు మట్టి అంటకుండా మెరుగైన రోడ్లపై ప్రయాణించే పరిస్థితి కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. గుడివాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్నామని ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్, గుడివాడ టిడిపి అధ్యక్షుడు పంద్రాజు సాంబయ్య, టిడిపి నాయకులు లింగం ప్రసాద్, గోర్జీ సత్యనారాయణ, చేకూరు జగన్మోహన్రావు, సయ్యద్ జబీన్, అడుసుమిల్లి శ్రీనివాసరావు, షేక్ జానీ, జనసేన నాయకులు పులపా మహేష్, 8వ వార్డు నాయకులు ఆర్నెపల్లి పాండు, వడ్డాది నాగరాజు, చీకటి శేషు, శారద, తాడికొండ వెంకట్రావు, చైతన్యకుమార్, పుల్లారావు, మహేష్, సచివాలయ ఉద్యోగులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

### నాగావళి బాలి యాత్రను

## జయప్రదం చేయండి

శ్రీకాకుళం, సెప్టెంబర్ 1 నేటి శుభోదయ : నవంబర్ 5న కార్తీక పౌర్ణమి రోజున జరిగే నాగావళి బాలియాత్రను జిల్లావాసులంతా పాల్గొని జయప్రదం చేయాలని నాగావళి బాలియాత్ర నిర్వహణ కమిటీ ప్రజలకు విజ్ఞప్తి చేసింది. పదివేల సంవత్సరాల చరిత్ర కలిగిన బాలియాత్ర మళ్ళీ శ్రీకాకుళం పట్టణంలో నాగావళి నది తీరంలో ఉమారుద్రకోటేశ్వర ఆలయం సన్నిధిలో జరుపుకోవడం మన అదృష్టమని కమిటీ పేర్కొన్నది. కార్తీకపౌర్ణమి రోజు ఉదయం పది గంటలకు స్థానిక కళింగ భవన్లో కళింగ చరిత్ర పరిశోదకుడు గూన అప్పారావు రచించిన బాలియాత్ర ( కళింగుల సాహస నౌకాయాన చరిత్ర ) పుస్తకం కళింగ ప్రముఖుల చేతుల మీదుగా ఆవిష్కరింప బడుతుందని, అనంతరం సాయంత్రం 6 గంటలకు బాలియాత్ర తెప్పొత్సవం ఉమారుద్ర కోటేశ్వర ఆలయం సన్నిధిలో నాగావళి నదిలో జరుగుతుందని నాగావళి బాలి యాత్ర నిర్వహణ కమిటీ ప్రతినిధి బగాది శ్రీరామ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## "పరిశోధనల నాణ్యతతోనే అంతర్జాతీయ స్థాయి గుర్తింపు"



తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 1 (నేటి- శుభోదయ) : పరిశోధనల నాణ్యతతోనే అంతర్జాతీయ స్థాయి గుర్తింపు లభిస్తుందని పలువురు వక్తలు సూచించారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్)లోని పరిశోధన మరియు అభివృద్ధి విభాగం, సంస్థల ఆవిష్కరణ మండలి (ఐఐసి) ఆధ్వర్యంలో పరిశోధన మరియు అభివృద్ధి అనే అంశంపై ఆచార్యులకు, పరిశోధక విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని, పరిశోధన ప్రతిపాదనల రచనపై కార్యశాలను నిర్వహించారు. ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్, డాక్టర్ ఎన్.వి.రమణారావు ప్రోత్సాహంతో డీన్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ డాక్టర్ జి.రవి కిరణ్ శాస్త్రి, ఐఐసి ప్రెసిడెంట్, డాక్టర్ కార్తికేయ శర్మ పర్యవేక్షణలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐఐటి హైదరాబాద్ కెమికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి, ప్రొఫెసర్ చంద్రశేఖర్ శర్మ, జీకేసీఐఈటి మాల్డా మాజీ డైరెక్టర్, ప్రొఫెసర్ పరమేశ్వరరావు ఆలపాటి, హాజరయ్యారు. ఈ సందర్బంగా ప్రొఫెసర్ చంద్రశేఖర్ శర్మ మాట్లాడుతూ పరిశోధనలో నైతిక విలువలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. నిధుల సాధనకు సమర్థవంతమైన పరిశోధన ప్రతిపాదనలు కీలకమని చెప్పారు. నూతన ఆవిష్కరణలు సమాజ అవసరాలకు పరిష్కారాలను అందించేలా పరిశోధనలు సాగాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా అమలవుతున్న ఉత్తమ పరిశోధనా విధానాలను అధ్యయనం చేసి, వాటిని స్థానిక అవసరాలకు అనుగుణంగా వినియోగించుకోవాలని సూచించారు. పరిశోధన నిధుల అవకాశాలు, పరిశోధన నైతికత, పరిశోధనా వ్యవస్థను బలోపేతం చేయడం, విద్యా నాయకత్వాన్ని పెంపొందించడం వంటి అంశాల గురించి వివరించారు. ప్రొఫెసర్ పరమేశ్వరరావు ఆలపాటి మాట్లాడుతూ పరిశోధనకు సరైన సమస్యను ఎంపిక చేసుకోవడం దగ్గరి నుంచి ప్రతిపాదన తయారీ వరకు ప్రతి దశలో శాస్త్రీయ దృక్పథం అవసరమని చెప్పారు. పరిశోధనకు సంబంధించిన నిధుల సంస్థల లక్ష్యాలు, ప్రాధాన్యతలను అర్థం చేసుకుని, వాటికి అనుగుణంగా ప్రతిపాదనలు రూపొందిస్తే నిధులు పొందే అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. పరిశోధన ప్రతిపాదనలో సమస్య ప్రాధాన్యత, లక్ష్యాలు, కార్యాచరణ ప్రణాళిక, ఆశించిన ఫలితాలు స్పష్టంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్ గా వ్యవహరించిన అసోసియేట్ డీన్, ఆచార్యులు డాక్టర్ తపస్ పరమాణిక్ మాట్లాడుతూ పరిశోధక విద్యార్థులు తమ పరిశోధనలను అత్యంత మెరుగైన రీతిలో రూపొందించేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని వివరించారు. అనంతరం అతిథులను డీన్లు డాక్టర్ వి.సందీప్, డాక్టర్ జీబి.వీరేష్ కుమార్ శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆచార్యులు, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

## వృద్ధులు, దివ్యాంగులు, వితంతు మహిళలకు ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ కొండంత అండ

**– బిలకలగూడూరులో పింఛన్లు పంపిణీ చేసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**





నంద్యాల, సెప్టెంబర్ 1, నేటి శుభోదయ : వృద్ధులు, దివ్యాంగులు, వితంతు తదితర అర్హులైన పింఛన్ దారులకు ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ కొండంత అండ అని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. మంగళవారం నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం గడివేముల మండలం బిలకలగూడూరు గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ వెయ్యి రూపాయలు పెంచేందుకు వైసీపీ అధినేత జగన్ ప్రభుత్వంకు ఇదేళ్ళు పట్టిందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారం లోకి వచ్చిన వెంటనే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పెంచిన వెయ్యి రూపాయల ప్రకారం మూడు నెలల మూడు వేలు, పెంచిన నాలుగు వేలు, మొత్తం రూ. 7 వేలు అర్హులైన వారికి పంపిణీ చేశారని, దివ్యాంగుల మూడు వేల పెన్షన్ రెట్టింపు చేసి నెలకు ఆరువేల రూపాయలు ఇచ్చిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కిందని, 100 శాతం వికలత్వం ఉన్న దివ్యాంగులకు, అనారోగ్యంతో మంచానికే పరిమితమైన బాధితులకు నెలకు రూ. 10 వేలు ప్రతి నెల ఇంటి వద్దకే వచ్చి ఇస్తుంది మా మంచి ఉమ్మడి ప్రభుత్వం అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లు అందజేసి, వారి యోగక్షేమాలను తెలుసుకున్నాననీ, పేద, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు సహా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సకాలంలో చేరేలా కృషి చేయడం మా ప్రభుత్వ బాధ్యత అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఈ కార్యక్రమంలో గడివేముల తహసీల్దార్ వెంకటరమణ, ఎంపీడీఓ వాసుదేవగుప్త, ఏ ఓ పవన్ కుమార్, టీడీపీ నాయకులు, మాజీ జడ్పీటీసీ కో – ఆప్షన్ సభ్యులు రఫిక్, గ్రామ టీడీపీ నాయకులు జయంత్ రెడ్డి, యుగంధర్, మాజీ ఎంపీటీసీ భాస్కర్, కె. బొల్లవరం బాబుల్ రెడ్డి, మాజీ గ్రామ సర్పంచ్ మాలిక్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## చింతలపూడి ఎత్తిపోతల పథకం భూ నిర్వాసిత రైతులకు న్యాయం చేయాలి

### ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్



ఏలూరు, సెప్టెంబర్ 1, నేటి శుభోదయ : చింతలపూడి ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయమైన పరిహారం చెల్లించకుండా రీ సర్వే పేరుతో అవి ప్రభుత్వ భూములుగా ప్రకటించడం దారుణమని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ తీవ్రంగా విమర్శించారు. మంగళవారం అన్నే భవనంలో చింతలపూడి ఎత్తిపోతల పథకం భూ నిర్వాసిత రైతుల సమస్యలపై ఆయన మాట్లాడారు. భూసేకరణలో భూములు కోల్పోతున్న రైతులకు 2013 భూసేకరణ చట్టప్రకారం పరిహారం అందించాల్సిందన్నారు. తమకు తక్కువ పరిహారం రావడంతో గతంలో రైతులు పెద్ద ఎత్తున పోరాటం చేశారని, గత,ప్రస్తుత ప్రభుత్వాలు హామీలు ఇచ్చాయి గానీ అమలు చేయలేదని ఫలితంగా భూ సేకరణ నిలిచిపోయిందన్నారు. రైతుల భూములు సేకరణ చేయకుండా అవి ప్రభుత్వ భూములుగా రికార్డులలో ఎలా చూపుతారని ప్రశ్నించారు. రైతుల భూ హక్కును కాలరాసే ప్రభుత్వ విధానం దుర్మార్గమన్నారు. టీ నర్సాపురం, చింతలపూడి మండలాల్లో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయమైన పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. రైతులు చేస్తున్న ఆందోళనకు రైతు సంఘం తరపున సంపూర్ణ సంఘీభావం ప్రకటించారు.

# తెన్నేరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

### - పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్



కంకిపాడు, సెప్టెంబర్ 1 నేటి శుభోదయ : పేదలు, వృద్ధులు,వితంతువులు,దివ్యాంగులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందని పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు. మంగళవారం తెన్నేరు గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. పింఛన్లను ఇంటి వద్దకే అందిస్తూ వృద్ధులు,వితంతువులు, దివ్యాంగులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. పేదల సంక్షేమం విషయంలో ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తోందని,అభివృద్ధితో పాటు సంక్షేమానికి సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు,ప్రజలకు అవసరమైన ప్రతి సందర్భంలో ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర గౌడ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ శౌంఠి శివరామ ప్రసాద్ గౌడ్,రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పీతా గోపీచంద్, కూటమి నాయకులు, కార్యకర్తలు,అధికారులు, లబ్ధిదారులు,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ఆగదు పెనమలూరు ప్రగతి పరుగులు ఆపదు

### -పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ -పెనమలూరు నియోజకవర్గ అభివృద్ధిలో మరో ముందడుగు -ముదునూరు--దూసరపాలెం రహదారి నిర్మాణానికి రూ.1 కోటి నిధులతో ఎమ్మెల్యే బోడే ప్రసాద్ శంకుస్థాపన

పెనమలూరు, సెప్టెంబర్ 1 నేటి శుభోదయ: కాటూరు నుంచి ముదునూరు వెళ్లే ప్రధాన రహదారి నుంచి దూసరపాలెం గ్రామాన్ని కలిపే ఈ రహదారి నిర్మాణంతో స్థానిక ప్రజలకు రాకపోకలు 5మరింత సులభతరం కానున్నాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూగతంలో ఆగిపోయిన అభివృద్ధి పనులకు మళ్లీ వేగం తీసుకొచ్చామని,ప్రజల అవసరాలకు అనుగుణంగా నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మౌలిక వసతులను మెరుగుపరుస్తామని తెలిపారు. అదేవిధంగా ముదునూరు నుంచి జాబర్లపూడి వరకు రూ. 17 లక్షల నిధులతో ప్రధాన రోడ్డు నిర్మానికి శంకుస్థాపన చేశారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో దాదాపు రూ. 12 కోట్ల విలువైన అభివృద్ధి పనులను వరుసగా ప్రారంభిస్తున్నామని, రానున్న రోజుల్లో



మరిన్ని నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శౌంఠి శివరామ ప్రసాద్ గౌడ్, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పీతా గోపీచంద్, ఎ. ఎం. సి చైర్మన్ కొండా ప్రవీణ్ కుమార్ నాయకులు పాల్గొన్నారు.

# త్వరలో అందుబాటులోకి రానున్న తుమ్మల రామబ్రహ్మం మున్సిపల్ పార్క్

### -కమీషనర్ ఎస్ మనోహార్





గుడివాడ, సెప్టెంబర్ 1 నేటి శుభోదయ : పట్టణ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడంతో పాటు, చిన్నారులు, వృద్ధులు మరియు కుటుంబ సభ్యులు సేదతీరేందుకు వీలుగా అభివృద్ధి చేస్తున్న తుమ్మల రామబ్రహ్మం మున్సిపల్ పార్క్ పనులు తుది దశకు చేరుకున్నాయని మునిసిపల్ కమీషనర్ సింహాద్రి మనోహార్ తెలిపారు. సీఆర్ డి ఎ నిధులు రూ. 1.17 కోట్లతో పార్క్ అభివృద్ధి పనులు చేపట్టడం జరిగింది. పార్క్‌లో అవసరమైన మౌలిక వసతులతో పాటు పచ్చదనం, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించే విధంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎస్. మనోహార్ మంగళవారం పార్క్‌ను పరిశీలించారు. జరుగుతున్న పనులను పరిశీలించి, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేసి పార్క్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు, కాంట్రాక్టర్‌కు సూచించారు. పార్క్ పరిసరాల్లో పరిశుభ్రత, పచ్చదనం, విద్యుత్ దీపాలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని కమిషనర్ సూచించారు. పార్క్ పనులు దాదాపు పూర్తికావస్తున్న నేపథ్యంలో త్వరలోనే తుమ్మల రామబ్రహ్మం మున్సిపల్ పార్క్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ ఇంజనీర్ రాజేష్, కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సేవలను మరింత బలోపేతం చేయాలి

### - ఆరోగ్య కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి డా. వెంకటేశ్వర్లు

తాడిపత్రి సెప్టెంబర్ 01 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : పట్టణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా సిబ్బంది పనిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ వెంకటేశ్వర్లు సూచించారు. తాడిపత్రి పట్టణంలోని శ్రీనివాసపురం యూపీహెచ్‌సీతో పాటు పాతకోట అర్బన్ హెల్త్ సెంటర్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా కేంద్రాల్లో రోగులకు అందుతున్న వైద్య సేవలు, నిర్వహణ తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రాలలో కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ (కేపీఐ) ఆధారంగా పనితీరును మెరుగుపరుచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వ ఉచిత వైద్య సేవలు, ఆరోగ్య కార్యక్రమాలు ప్రజలందరికీ త్వరితగతిన అందేలా చూడాలన్నారు. పనితీరు సూచికల్లో తాడిపత్రిని జిల్లాలోనే మెరుగైన స్థానంలో నిలబెట్టేందుకు సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పాతకోట వద్ద నిర్మాణంలో ఉన్న నూతన యూపీహెచ్‌సీ భవన పనులను డీఎంహెచ్ఓ పరిశీలించారు. పనుల పురోగతిపై అక్కడి ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, మిగిలిన పనులను వేగవంతం చేసి నెల రోజుల్లోగా నూతన భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు...

# కృష్ణాజిల్లా కలెక్టర్ బాలాజీ కి గవర్నర్ రెడ్ క్రాస్ సేవా స్వర్ణ పథకం

విజయవాడ, సెప్టెంబర్ 1 నేటి శుభోదయ : కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కు ప్రెసిడెంట్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీకి కృష్ణాజిల్లాలో రెడ్ క్రాస్ సంస్థకు పూర్తి స్థాయిలో నడిపిస్తున్నందుకుగాను మంగళవారం తుమ్మలపల్లి కళాక్షేత్రం విజయవాడలో జరిగిన వార్షిక సాధారణ సమావేశంలో రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ మరియు గవర్నర్ అబ్దుల్ నజీర్ రెడ్ క్రాస్ సేవా స్వర్ణ పథకంతో సత్కరించారు.




# కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుతో మంత్రి తుమ్మల భేటీ

### - కొత్తగూడెం విమానాశ్రయ కలకు రెక్కలు - సెప్టెంబరు 7న క్షేత్రస్థాయి పరిశీలనకు కేంద్ర సాంకేతిక బృందం - నాలుగైదు ప్రత్యామ్నాయ స్థలాలపై లోతైన అధ్యయనం - నివేదిక అనుకూలిస్తే తక్షణమే తదుపరి చర్యలు - కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు హామీ





న్యూఢిల్లీ, సెప్టెంబర్ 1, నేటి శుభోదయ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల దశాబ్దాల కల సాకారం దిశగా మరో కీలక ముందడుగు పడింది. జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు కోసం అనువైన స్థలాన్ని గుర్తించే ప్రక్రియలో భాగంగా సెప్టెంబరు 7న కేంద్ర సాంకేతిక బృందం తెలంగాణలో పర్యటించనుంది. నాలుగు నుంచి ఐదు ప్రత్యామ్నాయ ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, రన్‌వే నిర్మాణానికి అనుకూలత, భౌగోళిక పరిస్థితులు, వాతావరణం, భూసేకరణ తదితర అంశాలపై సమగ్రంగా అధ్యయనం చేయనుంది. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును కలిసి కొత్తగూడెం విమానాశ్రయం ఏర్పాటుపై చర్చించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల చిరకాల ఆకాంక్షను, విమానాశ్రయం ఏర్పాటుతో జిల్లాకు కలిగే రవాణా, పారిశ్రామిక, పర్యాటక ప్రయోజనాలను కేంద్ర మంత్రికి వివరించారు.

**- గత అడ్డంకులు, కొత్త ఆశలు**

గతంలో గుర్తించిన రెండు ప్రాంతాలు సాంకేతిక కారణాలతో అనుకూలంగా లేవని తేలడంతో, రాష్ట్ర ప్రభుత్వం అధికారులతో సమన్వయం చేసుకుంటూ కొత్తగా నాలుగైదు ప్రత్యామ్నాయ స్థలాలను గుర్తించినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. ఈ ప్రాంతాల్లో భూసేకరణ సౌలభ్యం, రన్‌వే నిర్మాణానికి అనువైన భూభాగం, వాతావరణ పరిస్థితులు వంటి కీలక అంశాలను నిపుణుల బృందం నిశితంగా అధ్యయనం చేయనుంది.

**- ఢిల్లీ వేదికగా కీలక భేటీ**

ఈ పరిణామాలపై మంగళవారం న్యూఢిల్లీలో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల చిరకాల ఆకాంక్షను కేంద్ర మంత్రి దృష్టికి సవివరంగా తీసుకెళ్లారు. జిల్లా అభివృద్ధిలో విమానాశ్రయం పోషించే పాత్రను, స్థానికుల రవాణా అవసరాలను మంత్రి తుమ్మల వివరించగా, కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు. సాంకేతిక బృందం నివేదిక అనుకూలంగా వచ్చిన వెంటనే విమానాశ్రయం ఏర్పాటుకు తదుపరి చర్యలు చేపడతామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు హామీ ఇచ్చినట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు.

**- మైత్రి పునాదిగా విజ్ఞప్తి**

ఈ సందర్భంగా కేంద్ర మంత్రితో తనకున్న చిరకాల మైత్రిని కూడా మంత్రి తుమ్మల గుర్తుచేశారు. రామ్మోహన్ నాయుడు తండ్రి, దివంగత నేత ఎర్రన్నాయుడుతో తనకున్న అనుబంధాన్ని ప్రస్తావించారు. పుణ్యక్షేత్రం భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానం ఉన్న ఈ ప్రాంత ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాధాన్యాన్ని, అలాగే జిల్లా ప్రజలకు విమానాశ్రయం వల్ల కలిగే ప్రయోజనాలను కేంద్ర మంత్రికి సవివరంగా వివరించారు. "భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజల దీర్ఘకాల ఆకాంక్షను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లాను. నా విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి, వెంటనే కేంద్ర సాంకేతిక బృందాన్ని పంపేందుకు చర్యలు చేపట్టిన కేంద్ర మంత్రి శ్రీ రామ్మోహన్ నాయుడికి, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు" అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

**- మరో రెండు ప్రతిపాదనలపైనా కదలిక**

రాష్ట్రంలోని ఇతర విమానాశ్రయ ప్రతిపాదనలపైనా కేంద్రంతో చర్చలు కొనసాగుతున్నాయని మంత్రి తుమ్మల తెలిపారు. మామునూరు (వరంగల్), ఆదిలాబాద్ విమానాశ్రయాల అంశంపై సెప్టెంబరు 2న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంతో చర్చించనున్నట్లు ఆయన వెల్లడించారు. దీన్నిబట్టి రాష్ట్రవ్యాప్తంగా విమానయాన మౌలిక సదుపాయాల విస్తరణపై సర్కారు ప్రత్యేక దృష్టి సారించినట్లు స్పష్టమవుతోంది. కేంద్ర సాంకేతిక బృందం నివేదిక సానుకూలంగా వస్తే.. భద్రాద్రి కొత్తగూడెం గగనతలంలో విమానం రెక్కలు విప్పే రోజు ఎంతో దూరంలో లేదన్న ఆశాభావం జిల్లావాసుల్లో వ్యక్తమవుతోంది.

# ఉద్యోగులు ప్రజలకు సేవలందించినప్పుడే గుర్తింపు

### జడ్పీ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ



అనంత పురం ఆగస్టు 01 నేటి శుభోదయ : జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం ప్రాంగణంలోని డి.పి.ఆర్.సి సమావేశ భవనం నందు జిల్లా ప్రజా పరిషత్ యాజమాన్యంలో పనిచేస్తున్న ఉప ముఖ్య కార్యనిర్వహణ అధికారి పరిపాలనాధికారి పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ పదవీ విరమణ సన్మాన సభలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి వారి జీవితంలో పదవీ విరమణ అనివార్యమని, పదవీ విరమణ పొందిన డిప్యూటీ సీఈఓ కృష్ణమూర్తి పరిపాలనాధికారి మహబూబ్ వలీ తమ సేవా కాలంలో సంస్థకు మంచి పేరు తీసుకురావడమే కాకుండా, కార్యాలయం పాలనను సమర్థవంతంగా నిర్వహించడానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన అధికారులను చైర్ పర్సన్ శాలువా, పూల మాలలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేసి వారి సేవలను ప్రశంసిస్తూ, పదవీ విరమణ అనంతరం వీరు ఆయురారోగ్యాలతో, సంతోషకరమైన శేష జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి విజయ లక్ష్మి ,ఉప ముఖ్య కార్య నిర్వహణ అధికారి మల్లికార్జున జి.ఎస్.డబ్ల్యు ఎస్ నోడల్ అధికారి నాసరా రెడ్డి , డ్వామా పీడీ , జడ్పీ పరిపాలనాధికారి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గుడివాడలో ఫ్లైఓవర్ల నిర్మాణ పనులపై ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సమీక్ష

**-నేషనల్ హైవే, ఆర్ అండ్ బి, పోలీస్ అధికారులతో ప్రజా వేదికలో భేటీ -ఫ్లై ఓవర్ నిర్మాణ పనుల కోసం... భీమవరం, మచిలీపట్నం రైల్వే గేట్లు తాత్కాలిక మూసివేత - ప్రజలకు ఇబ్బందులు లేకుండా ట్రాఫిక్ మళ్లింపు. -సర్వీస్ రోడ్లు సిద్ధం చేయాలని స్పష్టం చేసిన ఎమ్మెల్యే రాము -డిసెంబర్ నాటికి భీమవరం ఫ్లైఓవర్ ఒకవైపు సర్వీస్ అందుబాటులోకి తెస్తాం: ఎమ్మెల్యే రాము -కలెక్టర్ అనుమతులు రాగానే బైపాస్‌లో అడ్డంకులు తొలగింపు:అధికారుల వెల్లడి -డబుల్ లైన్ తర్వాత గూడ్స్ రైళ్లు పెరగడంతో ట్రాఫిక్ కష్టాలు...ఫ్లైఓవర్లతోనే శాశ్వత పరిష్కారం: ఎమ్మెల్యే**



గుడివాడ, సెప్టెంబర్ 1 నేటి శుభోదయ : గుడివాడ పట్టణంలో రైల్వే గేట్ల వద్ద చేపట్టబోతున్న ఫ్లైఓవర్ నిర్మాణ పనులపై ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అధికారులతో సమీక్షించారు. మంగళవారం ప్రజా వేదిక కార్యాలయంలో నేషనల్ హైవే, ఆర్ అండ్ బి, పోలీస్ శాఖల అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే.. ఫ్లైఓవర్ పనుల పురోగతి, ట్రాఫిక్ మళ్లింపు, సర్వీస్ రోడ్ల అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు. జిల్లా కలెక్టర్ నుంచి అవసరమైన అనుమతులు వచ్చిన వెంటనే నిర్మాణ పనులను ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నామని నేషనల్ హైవే డీఈ సత్యనారాయణ, ఆర్ అండ్ బీ డీఈ కామేశ్వరరావు ఎమ్మెల్యే రాము దృష్టికి తీసుకువచ్చారు. మచిలీపట్నం గేటు వద్ద సుమారు 70 మీటర్ల మేర నిర్మాణ పనులు చేపట్టాల్సి ఉండటంతో కొంతకాలం రైల్వే గేటును మూసివేయాల్సిన పరిస్థితి ఉంటుందని అధికారులు వివరించారు. గేటు మూసివేత సమయంలో ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించేలా ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపడుతున్నట్లు గుడివాడ ట్రాఫిక్ ఎస్ఐ పూడి నాగరాజు వివరించారు. అదేవిధంగా ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉండే భీమవరం బైపాస్ రోడ్డు వద్ద ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టే ముందు నుంచే అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే రాము భీమవరం గేటు వద్ద నిర్మాణ పనులు ప్రారంభించేలోపే సర్వీస్ రోడ్లను సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. రైల్వే, మున్సిపల్, పోలీస్, నేషనల్ హైవే, ఆర్ అండ్ బీ, ఆర్టీసీ తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. నిర్మాణ పనుల కారణంగా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడకుండా ప్రత్యామ్నాయ మార్గాలు, సర్వీస్ రోడ్లు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. కలెక్టర్ అనుమతులు వచ్చిన వెంటనే బైపాస్ రోడ్డులో అభివృద్ధి పనులకు అడ్డుగా ఉన్న నిర్మాణాలను తొలగిస్తామని నేషనల్ హైవే అధికారులు తెలిపారు. రైల్వే ఉన్నతాధికారులతో నిరంతరం సమీక్షలు నిర్వహిస్తున్నామని, ఫ్లైఓవర్ నిర్మాణానికి అవసరమైన గడ్డర్ల ఏర్పాటుకు సంబంధించిన చర్యలు కూడా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యేకు వివరించారు. డిసెంబర్ నాటికి ఫ్లై ఓవర్ బ్రిడ్జి ఒక వైపు సర్వీస్ అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.. గుడివాడలో నిర్మిస్తున్న ఫ్లైఓవర్ల పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. రైల్వే శాఖకు సంబంధించిన ప్రక్రియ సుదీర్ఘంగా కొనసాగడం, నిర్మాణాలకు అవసరమైన అనుమతులు ఆలస్యం కావడంతో పనుల్లో కొంత జాప్యం జరుగుతుందన్నారు. ప్రస్తుతం అన్ని శాఖలతో సమన్వయం చేసుకుంటూ పనులను వేగవంతం చేస్తున్నట్లు చెప్పారు. భీమవరం వైపు ఫ్లైఓవర్ సేవలు డిసెంబర్ నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో అధికారులు పనిచేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రస్తుతం ఆ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా సర్వీస్ రోడ్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు చెప్పారు. అలాగే బంటుమిల్లి రోడ్డు వైపు బైపాస్‌లో చేపడుతున్న కల్వర్టు నిర్మాణ పనులను కూడా వేగవంతం చేయాలని అధికారులకు సూచించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. డబుల్ లైన్ అందుబాటులోకి వచ్చిన తర్వాత భీమవరం రైల్వే గేటు మీదుగా గూడ్స్ రైళ్ల రాకపోకలు గణనీయంగా పెరిగాయని, దీంతో రైల్వే గేటు వద్ద వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాము తెలిపారు. తరచూ గేట్లు మూసివేయడం వల్ల ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యకు ఫ్లైఓవర్ నిర్మాణంతో శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు. ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, నిర్మాణ పనులతో పాటు ప్రత్యామ్నాయ రహదారులను కూడా సమాంతరంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. గుడివాడ పట్టణంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు, రైల్వే గేట్ల వద్ద వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగించడమే లక్ష్యంగా ఫ్లైఓవర్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు. రైల్వే శాఖకు సంబంధించిన ప్రక్రియలు కూడా వేగవంతం అయ్యేలా ఎంపీ వల్లభనేని బాలసౌరి సహకారంతో చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.ప్రజలకు ఉపయోగపడే మౌలిక వసతుల అభివృద్ధిలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తేనే పనులు వేగంగా పూర్తవుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నిర్మాణ సమయంలో ప్రజలకు తాత్కాలిక ఇబ్బందులు ఎదురైనా భవిష్యత్తులో గుడివాడ ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించేలా ఫ్లైఓవర్లను అందుబాటులోకి తీసుకురావడమే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

## పేదల ఇంటి తలుపు తట్టి రూ.4 వేల పెన్షన్ అందిస్తున్నాం

**- దేశంలోనే 65 లక్షల మందికి అత్యధిక పెన్షన్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్**
**- సీఎం చంద్రబాబు నిర్ణయం చారిత్రాత్మకం -- కూటమి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధితో సమగ్ర ప్రగతి**





అనంత పురం బ్యూరో ఆగస్టు 01 నేటి శుభోదయ : పేదల ఇంటి తలుపు తట్టి అర్హులైన ప్రతి ఒక్కరికీ నెలకు రూ.4 వేల సామాజిక భద్రతా పెన్షన్‌ను అందిస్తూ వారి కుటుంబాలకు అండగా నిలుస్తున్నామని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి అన్నారు.మంగళవారం పుట్టపర్తి మండలం పెడబల్లి పంచాయతీలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకొని వారి సమస్యలకు పరిష్కారం చూపాలని అక్కడికక్కడే అధికారులకు సూచించారు. ప్రజలు విన్నవించిన సమస్యలను ఎమ్మెల్యే పల్లె సింధూర ఎంతో ఓపిగ్గా విని వారి సమస్యకు అధికారుల ద్వారా పరిష్కారం చూపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన వర్గాల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. దేశంలోనే సుమారు 65 లక్షల మంది లబ్ధిదారులకు నెలకు రూ.2693.90 కోట్లు సామాజిక భద్రతా పెన్షన్లు అందిస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలవడం గర్వకారణమన్నారు. పేదల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ ప్రభుత్వం నేరుగా వారి ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ అందించడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. పెన్షన్ ద్వారా వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు తదితరులకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తూ ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తూనే రాష్ట్రంలో మౌలిక వసతులు, విద్య, వైద్యం, సాగునీరు, తాగునీరు, పరిశ్రమలు, ఉపాధి రంగాల్లో అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని చెప్పారు.పుట్టపర్తి నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంతో పాటు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు మండల కన్వీనర్ సొసైటీ అధ్యక్షులు విజయకుమార్, మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ నాయక్ మాజీ వైస్ ఎంపీపీ బొమ్మయ్య, సామకోటి ఆదినారాయణ ,టీడీపీ నాయలు నాగరాజు, పుల్లయ్య, మాజీ సింగల్ విండో అధ్యక్షులు ఓబులేసు శ్రీరాములు , కూటమి పార్టీల నాయకులు భాస్కర్ రెడ్డి, మహానంద ,మురళి, రాజేంద్ర ,శ్యామల ,వాణి , మొథీ ప్రభుత్వ అధికారులు డిప్యూటీ ఎంపీడీఓ ఇందిరాబాల ,రాజశేఖర్ ,శంకర్ రెడ్డి ,సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు, గ్రామస్థులు,టీడీపీ ,బిజెపి,జన సేన నాయకులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా క్లెయిమ్‌లు, అభ్యంతరాల గడువు సెప్టెంబర్ 10 వరకు పొడిగింపు

**- తుది ఓటర్ల జాబితా ప్రచురణ అక్టోబర్ 9న - జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ఓ.ఆనంద్**

అనంతపురము బ్యూరో సెప్టెంబర్ 01 నేటి శుభోదయ : ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సర్ కార్యక్రమంలో భాగంగా క్లెయిమ్‌లు అభ్యంతరాల (జశ్రీఖఊఎం డ ూఎియవవ్ఙఊశీఅం) స్వీకరణ గడువును 2026 సెప్టెంబర్ 10వ తేదీ వరకు పొడిగించినట్లు చీఫ్ ఎలెక్టోరల్ అధికారి, ఏపీ వారి ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.అలాగే గతంలో నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం తుది ఓటర్ల జాబితా ప్రచురణ తేదీని 2026 అక్టోబర్ 3వ తేదీ నుంచి అక్టోబర్ 9వ తేదీకి రీ-షెడ్యూల్ చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవడానికి, జాబితాలో పేర్ల మార్పులు, చేర్పులు, అభ్యంతరాలు తెలియజేయడానికి ఈ పొడిగించిన గడువును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పింఛన్ లబ్ధిదారులకు సకాలంలో పింఛన్ల పంపిణీ వియంసి కమిషనర్ ధ్యానచంద్ర



విజయవాడ, సెప్టెంబర్ 1 (నేటి శుభోదయ): విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం ఉదయం అరండల్‌పేట పరిసర ప్రాంతాల్లో పర్యటించి ఎన్టీఆర్ భరోసా పింఛన్ లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ పింఛన్ లబ్ధిదారుల ఆధార్ వివరాలను పరిశీలించి, ఫేస్ రికగ్నిషన్ సిస్టం (ఖీ=ూ) ద్వారా ధృవీకరణ అనంతరం పింఛన్ మొత్తాలను అందజేశారు. పింఛన్ లబ్ధిదారులతో స్వయంగా మాట్లాడి ప్రతి నెలా పింఛన్ సకాలంలో అందుతున్నదా, సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పంపిణీ చేస్తున్నారా, పింఛన్ పొందడంలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. అరండల్‌పేట ప్రాంతానికి చెందిన అల్లాడి మీనాక్షి, దొంగర తిరుపతమ్మ, నాగులపల్లి సతీష్, చీమకుర్తి స్వరాజ్యం తదితర పింఛన్ లబ్ధిదారులకు కమిషనర్ ధ్యానచంద్ర స్వయంగా ఖీ=ూ ద్వారా ధృవీకరణ చేసి పింఛన్ మొత్తాలను పంపిణీ చేశారు. పింఛన్ పంపిణీ ప్రక్రియపై లబ్ధిదారుల నుంచి వివరాలు తెలుసుకున్న కమిషనర్, పింఛన్లు సకాలంలో అందుతున్నాయా, పంపిణీలో ఎటువంటి సమస్యలు ఎదురవుతున్నాయా అనే అంశాలను పరిశీలించారు. లబ్ధిదారులు ప్రతి నెలా పింఛన్ సకాలంలో అందుతున్నదని, ఎటువంటి ఇబ్బందులు లేవని తెలియజేయడంతో కమిషనర్ సంతృప్తి వ్యక్తం చేశారు.ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ ప్రక్రియలో అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సకాలంలో పింఛన్ అందేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మధ్యాహ్నం మూడు గంటల వరుకు, సర్కిల్ వన్ పరిధిలో 19,234 పెన్షన్ లకు గాను 17,938, సర్కిల్ 2 పరిధిలో 25,055 పెన్షన్ లకు గాను 23,239, సర్కిల్ 3 పరిధిలో 19,652 పెన్షన్ లకు గాను 18,083, మూడు సర్కిల్స్ పరిధిలో మొత్తం 63,941 పెన్షన్ లకు 59,260 పెన్షన్ల పంపిణీ చేశారని, అంటే దాదాపు 92% పెన్షన్ పంపిణీ చేశారని తెలిపారు. ఈ పర్యటనలో జోనల్ కమీషనర్ కె. ప్రభుదాస్, సీడిఓ జగదేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

## నగరం లో హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, వాటర్ ప్లాంట్లపై ముమ్మర తనిఖీలు



విజయవాడ, సెప్టెంబర్ 1 (నేటి శుభోదయ):విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు ప్రజారోగ్యం సిబ్బంది మంగళవారం ఉదయం కలరా హాస్పిటల్, మిల్క్ ఫ్యాక్టరీ, ధోబి ఖానా, లయోలా కాలేజ్ రోడ్డు పరిధిలోని హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, ఆర్ఓ వాటర్ ప్లాంట్లపై విస్తృత తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా మణికంఠ టిఫిన్ సెంటర్, శ్రీకృష్ణ వాటర్ ప్లాంట్, వీనస్ చికెన్ షాప్, మాధురి కర్రీస్ పాయింట్తో పాటు పలు హోటళు ,, తిరుమల టిఫిన్స్ ఆహార విక్రయ కేంద్రాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా హోటళ్లు, ఆహార విక్రయ కేంద్రాల్లో పరిశుభ్రత ప్రమాణాలు, ఆహార వ్యర్థాల నిర్వహణ, డస్ట్‌బిన్ల ఏర్పాటు, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను అధికారులు పరిశీలించారు. తనిఖీల్లో కొన్ని ప్రాంతాల్లో పరిశుభ్రత లోపాలు, ఫుడ్ వేస్ట్‌ను సక్రమంగా నిర్వహించకపోవడం, డస్ట్‌బిన్లు లేకపోవడం, పరిసరాలను అపరిశుభ్రంగా ఉంచడం వంటి లోపాలను గుర్తించారు. ఈ మేరకు సంబంధిత హోటల్, వ్యాపార సంస్థల యజమానులకు నోటీసులు జారీ చేశారు. ఏడు రోజులలోపు గుర్తించిన లోపాలను సరిదిద్దుకోవాలని, లేనిపక్షంలో సంబంధిత సంస్థలపై జరిమానా విధించడంతో పాటు ట్రేడ్ లైసెన్స్ రద్దుకు చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యంగా నగరంలోని హోటళ్లు, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లు, ఇతర ఆహార విక్రయ కేంద్రాలపై ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని విజయవాడ నగరపాలక సంస్థ తెలియజేసింది. ఈ పర్యటనలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, శానిటరీ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలకు బ్రాండ్ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే గద్దె

విజయవాడ, సెప్టెంబర్ 1 (నేటి శుభోదయ): ప్రజా సంక్షేమ పథకాలకు తెలుగుదేశం పార్టీ బ్రాండ్ అని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. మంగళవారం ఉదయం తూర్పు లోని 11వ డివిజన్‌లో సామాజిక ఫించన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. డివిజన్‌లోని మరీదు పుల్లారావు వీధి ప్రాంతంలో జరిగిన ఫించన్ల పంపిణీలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ హజరై లబ్ధిదారులకు స్వయంగా ఫించన్ల నగదును అందచేశారు. జలగం శాంత కుమారికి రూ. 6 వేలు, కొనపల్లి లక్ష్మీ నరసింహకు రూ. 4 వేలు, త్రిపుర సత్యవతికి రూ. 4 వేలు, షేక్ బాజీకి రూ. 4 వేల నగదును గద్దె అందచేశారు. ఈ సందర్భంగా గద్దె మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుంచి ప్రతి నెల 1వ తేదిన లబ్ధిదారుల ఇళ్ళకు వెళ్ళి ఫించన్లు ఇస్తున్నామని, 1వ తేది ఆదివారం లేదా సెలవు రోజు అయితే ముందు రోజే ఫించన్లు అందచేస్తున్నామని, ఇది పేదల సంక్షేమంపై కూటమి ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అని తెలిపారు. ఫించన్ అంటే తెలుగుదేశం పార్టీ బ్రాండ్ అన్నారు. అన్న ఎన్టీఆర్ రూ. 35లతో ప్రవేశపెట్టిన ఫించన్‌ను ఇప్పుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చొరవతో రూ. 4 వేలకు చేరుకుందని చెప్పారు. వెలిగొండ ప్రాజెక్టు సుదీర్ఘ చరిత్ర ఉందని, మూడు దశాబ్దాల క్రింద వెలిగొండ ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శంకుస్థాపన చేశారని చెప్పారు. వైఎస్. రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి హయాంలలో కొంత పనులు జరిగాయని, వైఎస్.జగన్ హయాంలో వెలుగొండ ప్రాజెక్టు టన్నెల్‌లో యంత్రాల ఇరుక్కుపోతే వాటిని తీసే కార్యక్రమం కూడా ఆయన చేపట్టలేదన్నారు. జగన్ హయాంలో కేవలం 2 శాతం పనులే జరిగియాని రికార్డులు చెబుతున్నాయని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి ప్రారంభించామని చెప్పారు. గత ఎన్నికల్లో వైనాట్ 175? అని, సిద్ధం! అని పెద్దగా బ్యానర్లు పెట్టి ప్రచారం చేసుకున్నారని, చివరకు అసెంబ్లీ ఎన్నికల్లో



కేవలం 11 సీట్లకు పరిమితమయ్యారని విమర్శించారు. ఇప్పుడు క్రెడిట్ చోరీ అంటూ అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన జగన్ ప్రజలకు పచ్చి అబద్ధాలు చెప్పడం సరికాదని, ప్రజలకు వాస్తవాలు చెప్పాలన్నారు. డీఎస్సీ ద్వారా 16 వేల మందికి ఉద్యోగాలను కూటమి ప్రభుత్వం అందచేసిందని, డీఎస్సీపైన అవాస్తవాలు ప్రచారం చేశారని, ప్రజలకు వాస్తవాలు చెబితే ఎవరి హయాంలో అభివృద్ధి, సంక్షేమం జరిగిందో ప్రజలు గ్రహిస్తారని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కూటమి ప్రభుత్వం ఫించన్లు అందచేయనుందని, అక్టోబర్ 1వ తేదిన రాష్ట్రంలో నూతనంగా 3 లక్షల ఫించన్లు పంపిణీ చేయనుందని చెప్పారు. భర్త మరణించిన తర్వాత అతని భార్యకు మరుసటి నెల నుంచి ఫించన్లు అందచేస్తున్నామని, ఈ విధంగా కొత్తగా ప్రతి నెల వెయ్యి ఫించన్లు ఇస్తున్నామని చెప్పారు. అభివృద్ధి పనులు చేయడంతో పాటుగా సంక్షేమ పథకాలను ధీటుగా తమ ప్రభుత్వం అమలు చేస్తోందని ఎమ్మెల్యే గద్దె అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నాదెళ్ల రాజేష్, ముమ్మనేని ప్రసాద్, జాస్తి సురేష్, కోనేరు రాజేష్, నందిపాటి దేవానంద్, లంకా రేవంత్ కుమార్, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, పామర్తి కిషోర్, కొలసాని నాగమణి, కర్ణ రమేష్, వల్లభనేని సుగుణ, దేవరపల్లి ఆంజనేయులు, మాలతి, బంగారు మురళీ, చెరుకూరి మాధవి,గల్లా రవి తదితరులు పాల్గొన్నారు.

# “గద్దె” నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమంలో దూసుకెళ్తున్న తూర్పు నియోజకవర్గం కొమ్మారెడ్డి పట్టాభి రామ్

విజయవాడ, సెప్టెంబర్ 1 (నేటి శుభోదయ): ఎమ్మెల్యే గద్దె రామమోహన్ నాయకత్వంలో విజయవాడ తూర్పు నియోజకవర్గం అభివృద్ధి, సంక్షేమంలో దూసుకెళ్తోందని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి అన్నారు. గద్దె ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి కీలకంగా పనిచేస్తూ తూర్పుని టీడీపీకి కంచుకోటగా మార్చారని తెలిపారు. మంగళవారం ఉదయం 3వ డివిజన్ గణేష్ నగర్ లో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ, ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి రామ్, టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం ఇంటింటికి టీడీపీ కరపత్రాలు పంపిణీ చేసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొమ్మారెడ్డి పట్టాభి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో పింఛన్ల కోసం రూ. 73 వేల కోట్లు ఖర్చు చేసిందని, ప్రతి నెలా సుమారు రూ. 2,700 కోట్లు పింఛన్ల కోసం వెచ్చిస్తోందని పట్టాభి తెలిపారు. పింఛన్ నగదు అందుకుంటున్న వృద్ధుల ముఖాల్లో కనిపించే చిరునవ్వులు తమకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తున్నాయని అన్నారు. ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో భాగంగా ప్రతి గడపకు వెళ్లి ప్రజలను కలుస్తూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తున్నామని చెప్పారు. గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై ప్రజలు విశ్వాసం చూపిస్తూ టీడీపీ నాయకులు, కార్యకర్తలను ఆప్యాయంగా పలకరిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం పింఛన్ పెంపునకు



ఐదేళ్ల సమయం తీసుకుంటే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ. 1,000 పెంచిందన్నారు. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం అందించామని తెలిపారు. ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు టీడీపీ శ్రేణులు ఇంటింటికీ వెళ్లడంతో పాటు ప్రతి శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో మరో మూడు లక్షల మందికి కొత్తగా పింఛన్లు అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటున్నారని గద్దె క్రాంతి కుమార్ తెలిపారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, తాడి బాబురావు, గద్దె రమేష్, యలమంచిలి పండు, రాగాని సాయి, గుంజా ఏసు, సత్యనారాయణ రాజు, కొండలరావు, అజయ్ తదితరులు ఉన్నారు

# పేదల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం

## – మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి





అనంతపురం ఆగస్టు 01 నేటి శుభోదయ : అనంతపురం నగరంలోని 29వ డివిజన్‌లోని బూత్ నెం. 155 పరిధిలో ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ చేశారు. మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ బల్లా పల్లవి ఇంటింటికి వెళ్లి వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు చెప్పిన హామీలు అన్నింటిని నెరవేర్చడం జరుగుతోందన్నారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే 4 వేల రూపాయలు పెన్షన్ తో పాటు మూడు నెలల అరియర్స్ కలిపి ఒకే నెలలో 7 వేల రూపాయలు ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికె దక్కుతుందన్నారు. ప్రతినెల ఒకటో తేదీన ఉదయం ఆరు గంటలకే పెన్షన్లు అందజేస్తున్నామని తెలిపారు. సూపర్ సిక్స్ హామీలను అన్నింటిని నెరవేర్చడం జరిగిందన్నారు. ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. చంద్రబాబు నాయుడు ఒక విజన్ ఉన్న నాయకుడని 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ ను స్వర్ణాంధ్ర ప్రదేశ్ గా మార్చుతాడని అన్నారు. గతంలో ఉమ్మడి రాజధానిగా ఉన్నప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 1995 నుంచి 2004 వరకు ముఖ్యమంత్రిగా ఉన్నారని హైదరాబాద్ సిటీని హైటెక్ సిటీగా మార్చారన్నారు. పంపిణీ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తలారి ఆదినారాయణ, జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, మున్వర్ తదితరులు పాల్గొన్నారు.

# “బైక్ యాక్సిడెంట్ కు గురైన వైసీపీ కార్యకర్తకు వడ్డీ పరామర్శ”

తాడేపల్లిగూడెం సెప్టెంబరు1 (నేటి- శుభోదయ) తాడేపల్లిగూడెం పట్టణం 12వ వార్డుకు చెందిన వైసీపీ కార్యకర్త సోమ మురళీకృష్ణ కు బైక్ యాక్సిడెంట్ జరిగి ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలిసిన తాడేపల్లిగూడెం వైసిపి ఇన్చార్జ్ వడ్డీ రఘురాం నాయుడు ఆ కుటుంబానికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వడ్డీ మాట్లాడుతూ వైసీపీ కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని మిమ్మల్ని కాపాడుకునే బాధ్యత నాదని ధైర్యంగా



ఉండాలని ఆయన అన్నారు. ఆయన వెంట వైసిపి నాయకులు వెలనాటి సత్తిబాబు, వట్టి బుజ్జి, లంకా రాజశేఖర్, మాస్టర్ సూర్యచంద్రరావు మరియు వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల జీవితాల్లో పండుగ వాతావరణం తీసుకొచ్చిన కూటమి ప్రభుత్వం, అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా పెన్షన్లు. ఎమ్మెల్యే బొండా ఉమా



విజయవాడ, సెప్టెంబర్ 1 (నేటి శుభోదయ): 24వ డివిజన్ పుష్ప హోటల్ సెంటర్, కాజా ముసలయ్య వీధిలో ‘పేదల సేవలో’ కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)తో కలిసి ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం 26వ డివిజన్ మారుతీనగర్ కాలువ ఒడ్డు, గద్దె పూర్ణచంద్రరావు స్ట్రీట్‌లో నిర్వహించిన ‘పేదల సేవలో’ కార్యక్రమంలో బొండా ఉమా పాల్గొని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఉమా మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో పేదలు, వృద్ధులు, వితంతువులు, వికలాంగుల జీవితాల్లో పండుగ వాతావరణం నెలకొన్నదని అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. గతంలో పెన్షన్ల కోసం వృద్ధులు, వితంతువులు, వికలాంగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఒక నెల పెన్షన్ వస్తే మరో నెల వస్తుందో లేదో తెలియని పరిస్థితులు ఉండేవని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ వ్యవస్థను సరళీకృతం చేసి, పారదర్శకత, జవాబుదారీతనంతో అర్హులైన ప్రతి ఒక్కరినీ గుర్తించి వారి ఇంటి వద్దకే పెన్షన్ అందించే విధంగా వ్యవస్థను పటిష్టం చేసిందన్నారు. చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు గతంలో రూ. 3,000గా ఉన్న పెన్షన్‌ను రూ. 4,000కు పెంచడంతో పాటు వికలాంగుల పెన్షన్‌ను రూ. 3,000 నుంచి రూ. 6,000కు పెంచామని తెలిపారు. మంచానికే పరిమితమైన వారికి రూ. 10,000, తలసేమియా బాధితులకు రూ. 15,000 పెన్షన్ అందిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి నెల వేకువజామునే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందించడం వల్ల వృద్ధులు, వితంతువులు, వికలాంగుల కళ్లల్లో ఆనందం కనిపిస్తోందన్నారు. లబ్ధిదారులు తమకు ఆశీస్సులు అందిస్తున్నప్పుడు తమ జన్మ ధన్యమైనట్టుగా భావిస్తున్నామని బొండా అన్నారు. మహిళలకు నెలకు రూ. 1,500 చొప్పున సంవత్సరానికి రూ. 18,000 అందించే హామీని కూడా త్వరలో అమలు చేస్తామని తెలిపారు. ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల సంక్షేమం కోసం భవిష్యత్తులో కూడా నిరంతరం పనిచేస్తామని స్పష్టం చేశారు. కేశినేని చిన్ని మాట్లాడుతూ విజయవాడ సెంట్రల్ లో బొండా ఉమా ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి కూడా ప్రత్యేక దృష్టి సారిస్తోందని తెలిపారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు తదితర అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు సకాలంలో అందించడం ద్వారా ప్రభుత్వం ప్రజల పట్ల తన బాధ్యతను చాటుకుంటోందన్నారు. సంక్షేమ పథకాల అమలుతో పాటు విజయవాడ నగర ప్రజల చిరకాల వాంఛ అయిన సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు కూడా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని కేశినేని శివనాథ్ తెలిపారు. జి.ఓ. నెం. 30 ద్వారా ఇళ్ల స్థలాల రెగ్యులరైజేషన్‌కు చర్యలు తీసుకుంటున్నామని, విజయవాడ నగర పరిధిలో సుమారు 40,000 మంది పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ చేసే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను విజయవాడకు తీసుకువచ్చి ఈ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. మేనిఫెస్టోలో పేర్కొన్న సంక్షేమ పథకాలతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలను కూడా పరిష్కరించడమే తమ లక్ష్యమని శివనాథ్ తెలిపారు. ఎమ్మెల్యే బొండా ఉమా ఇతర ప్రజాప్రతినిధులు నిరంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని కలిసి నియోజకవర్గంలోని సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్తున్నారని చెప్పారు. ప్రజలు చిరకాలంగా ఎదురుచూస్తున్న ఇళ్ల స్థలాల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వల్లభనేని రాజేశ్వరి, వల్లభనేని సతీష్, తోట పాండు, 24వ డివిజన్ అధ్యక్షులు జాడ దుర్గారావు, గుడ్డేటి మురళి, సురవరపు నాగరాజు, స్థానిక ప్రజాప్రతినిధులు, డివిజన్ నాయకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ఫలితాలు ప్రత్యక్షంగా కనిపిస్తున్నాయి

- గ్రామాల పురోగతికి సక్రమంగా వినియోగపడాలంటే స్థానిక సంస్థల్లోనూ కూటమి అభ్యర్థుల విజయం తప్పనిసరి..!

- బీజేపీ సీనియర్ నాయకులు నీరుకొండ వీరన్న చౌదరి



కోరుకొండ, సెప్టెంబర్ 1, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె) : మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో ఏర్పడిన 'డబుల్ ఇంజన్ సర్కార్' సాధించిన ఫలితాలు ఇప్పుడిప్పుడే ప్రజలకు ప్రత్యక్షంగా కనిపిస్తున్నాయని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, రాజానగరం బీజేపీ ఇన్ ఛార్జ్ నీరుకొండ వీరన్న చౌదరి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పోలవరం ప్రాజెక్టు పనులు, రాజధాని అమరావతి నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయని తెలిపారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో నిధులు అందిస్తూ సహకరిస్తోందని పేర్కొన్నారు. వైసీపీ వైఖరి చాలా దారుణంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకుల తీరుపై వీరన్న చౌదరి తీవ్రంగా మండిపడ్డారు. రాజకీయ ఉనికి కోసమే విమర్శలు చేస్తున్నారన్నారు. ఘోర పరాజయం తర్వాత వైఎస్సార్సీపీ నాయకులు తమ రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి మాత్రమే కూటమి ప్రభుత్వంపై నిరంతరం అవాస్తవాలు ప్రచారం చేస్తూ బురదజల్లుతున్నారని ఆరోపించారు. అభివృద్ధికి అడ్డంకులు సృష్టిస్తున్నారన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందడానికి, ప్రభుత్వానికి ఏదో రకంగా చెడ్డపేరు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. కేంద్రం నుంచి వచ్చే నిధులను, రాష్ట్ర అభివృద్ధిని ఏదో విధంగా అడ్డుకుని, తమ పార్టీని బలోపేతం చేసుకోవాలనే కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. స్థానిక ఎన్నికల్లో కూటమికి మద్దతు ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలందరూ కూటమి ప్రభుత్వానికి పూర్తి మద్దతు పలకాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం నుండి నేరుగా గ్రామ పంచాయతీలకు వచ్చే 15వ ఆర్థిక సంఘం నిధులతో పాటు ఇతర అభివృద్ధి నిధులన్నీ గ్రామాల పురోగతికి సక్రమంగా వినియోగపడాలంటే స్థానిక సంస్థల్లోనూ కూటమి అభ్యర్థుల విజయం అవసరమని తెలిపారు.

**విజయసాయిరెడ్డి వ్యాఖ్యల ఖండన:**

వైసీపీ నాయకుడు విజయసాయిరెడ్డి ఇటీవల చేసిన వ్యాఖ్యలను వీరన్న చౌదరి తీవ్రంగా ఖండించారు. 'పార్టీకి రాజీనామా చేసి వ్యవసాయం చేసుకుంటాను' అంటూ విజయసాయిరెడ్డి మాట్లాడటం ఆయన నైతిక వైఫల్యానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. వైసీపీ నాయకుల మాటలను ప్రజలు ఇక ఎంతమాత్రం నమ్మే పరిస్థితి లేదని స్పష్టం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు క్షుణ్ణంగా గమనిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు తగరంపూడి గణపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్.నినో విపత్తు సమయంలో త్రాగునీటి అవసరాలకు మొదటి ప్రాధాన్యత

-కేంద్ర ప్రభుత్వం నిర్దేశాల మేరకు జూలై 31, 2027 వరకు సరిపడా త్రాగునీటిని నిల్వ చేసుకోవాలి.

- సాగుకు నీరు ఇవ్వడంపై చాలా కసరత్తు చేసాం.. రెండు నెలల కిందటే ఆరుతడి పంటలు వేయవద్దని చెప్పాం..

- విపత్కర పరిస్థితుల నేపథ్యంలో రైతులు వరి, మిర్చి వేయొద్దని సూచన.. క్లిష్ట పరిస్థితుల్లో అందరూ సహకరించాలి..

- నవంబర్ 10 వరకు టీబీ డ్యాం నీరు వచ్చేలా అధికారులు ప్లాన్ చేయండి..

- రాబోయే 80 రోజుల నీటి వినియోగ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలి..

-తుంగభద్ర డ్యాంకి ఉన్న 33 గేట్లు ఒకేసారి మార్చాం.. అది అల్ ఇండియా రికార్డు.

- సాగునీటి సలహా మండలి సమావేశంలో రాష్ట్ర ఆర్థిక ఉ ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్





అనంతపురం బ్యూరో సెప్టెంబర్ 01నేటి శుభోదయ : :ఎల్.నినో విపత్తు సమయంలో త్రాగునీటి అవసరాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని రాష్ట్ర ఆర్థిక ఉ ప్రణాళిక, వాణి శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కే పేర్కొన్నారు. అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో మంగళవారం జలవనరుల శాఖ ఆధ్వర్యంలో సాగునీటి సలహా మండలి (ఐఏబి) సమావేశం నిర్వహించగా.. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్థిక ఉ ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, తాడిపత్రి ఎమ్మెల్యే జెసి.అస్మిత్ రెడ్డి, సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, అసిస్టెంట్ కలెక్టర్ సుయాశ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ 30 సంవత్సరాల అనుభవంలో ఇంత విపత్తు చూడలేదన్నారు. 1994 నవంబర్లో ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత, అదే సంవత్సరం డిసెంబర్లో తాగునీటి ఎద్దడి ప్రారంభమైందని, ప్రారంభంలో హెచ్ఎల్సీ ప్రాజెక్ట్ పై పూర్తి అవగాహన లేకపోయినా, తుంగభద్ర డ్యామ్ వరకు ఉన్న ఇంజనీర్లతో మాట్లాడి స్వయంగా నోట్స్ తయారు చేసుకుంటూ ప్రాజెక్ట్ పై అవగాహన పెంచుకున్నామన్నారు. రైతుల జీవితాలను, వారి కష్టాలను ప్రత్యక్షంగా చూశానని, హెచ్ఎల్సి జిబిసి ఆయకట్టు పరిధిలోని రైతులు ఎకరానికి ?40,000 నుండి ?45,000 వరకు కౌలు, ఎరువులకు పెట్టుబడి పెడుతూ ప్రకృతితో పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. సాగుకు నీరు ఇవ్వడంపై చాలా కసరత్తు చేశామని, రెండు నెలల కిందటే ఆరుతడి పంటలు వేయండి అని చెప్పామని, ముందే రైతులను ప్రభుత్వం నుంచి అప్రమత్తం చేశామన్నారు. ఎల్.నినో నేపథ్యంలో నీటి కొరత మరియు వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా రైతులకు ముందుగానే హెచ్చరికలు చేశామని, జూలై, ఆగస్టు నెలల్లో చాటింపు వేయించి ఆరుతడి పంటల వైపు మళ్లించేలా చర్యలు తీసుకున్నామన్నారు. టిబి డ్యామ్ గేట్లు డ్యామేజ్ అయిన సమయంలో ఎంతగానో బాధపడ్డానని, చరిత్రలో నిలిచి పోయేలా ఒకే సీజన్లో అన్నిగేట్లు ఒకేసారి మార్చడం జరిగిందని, తుంగభద్ర డ్యాంకి ఉన్న 33 గేట్లు మారిస్తే అది అల్ ఇండియా రికార్డు అయిందని, రెండేళ్ల కిందట గేటు కొట్టుకుపోతే వెంటనే వేశామన్నారు. గేట్ల మార్పుకి ఇరిగేషన్ శాఖ మంత్రి ఎంతగానో సహకరించారన్నారు. హెచ్.ఎల్.సి లోఎనిమిది బ్రిడ్జిలు కూలిపోయి నీటి ప్రవాహానికి అడ్డుగా ఉంటే గత ఐదు సంవత్సరాలలో పట్టించుకోలేదని, అలాగే వదిలేస్తే.. 30--35 కోట్ల రూపాయలు వెచ్చించి వంతెనలను నిర్మించామన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశాల మేరకు జూలై 31, 2027 వరకు సరిపడా త్రాగునీటిని నిల్వ చేసుకోవాలని తెలిపారని, త్రాగునీటి అవసరాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో గోదావరి నీళ్లు వచ్చే చోట మినహా మిగిలిన ప్రాంతాల్లో వరి, మిర్చి వంటి ఎక్కువ నీరు అవసరమయ్యే పంటలను వేయవద్దని, రైతులు ఆరుతడి పంటలనే ఎంచుకోవాలని సూచించారు. కృష్ణ యాజమాన్య బోర్డు సమావేశం జరగాల్సింది వాయిదా పడిందని, అయినా కూడా ఏ విధంగా రైతులకు నీళ్లు ఇవ్వాలనే అంశంపై ప్రయత్నం చేస్తున్నామన్నారు. ముందుగా జిల్లాలో త్రాగునీరు ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని, త్రాగునీటికి నీళ్లు ఇచ్చాకే చెరువులకు ఇవ్వాలి అన్న విషయం ఆలోచిస్తామన్నారు. ఈ విపత్కర ఎల్.నినో నేపథ్యంలో రైతులు వరి, మిర్చి వేయొద్దని సూచన అందరికి చేరాల్సిన అవసరం ఉందని, ఇలాంటిక్లిష్ట పరిస్థితుల్లో అందరూ సహకరించాలన్నారు. నవంబర్ 10 వరకు టీబీ డ్యాం నీరు వచ్చేలా అధికారులు ప్లాన్ చేయాలని, తుంగభద్ర డ్యామ్ మూసివేసే లోపు.. 10వ తేదీ నవంబర్ లోపు వచ్చే నీటిని విలైనంత ఎక్కువగా మనం వాడుకునేలా ఉండాలని, 80 రోజుల ప్రణాళికను ఇరిగేషన్ శాఖ వారు తయారు చేయాలన్నారు. ప్రస్తుతం తుంగభద్ర డ్యామ్ నుండి నవంబర్ 10వ తేదీ వరకు నీటి విడుదలకు ప్రణాళిక ఉండగా.. అవసరమైతే కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి మరో 10--15 రోజులు పొడిగించేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. శ్రీశైలంలో విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేసి, అందుబాటులో ఉన్న ప్రతి నీటి బొట్టును ఆయకట్టు మరియు తాగునీటి అవసరాలకే వినియోగించాలని నిర్ణయించారు. రాబోయే 80 రోజుల నీటి వినియోగ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులు మిర్చి, వరి వేయరాదన్నారు. హెచ్.ఎన్.ఎన్ ఎస్ నీటిపై 4వ తేదీ అనంతరం మరోసారి చర్చించి స్పష్టత ఇద్దామన్నారు. పీఏబీఆర్ లో నీటి నిల్వలు తగ్గకుండా చూడాలని, వరి, మిర్చి పంటలకు నీరు ఈసారి ఇచ్చే అవకాశం లేదు..ఆరుతడి పంటలకు మాత్రమే నీరు అందించడం జరుగుతుందన్నారు. రైతులతో అనవసరంగా ఖర్చుపెట్టించే పనులు చేయొద్దని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. వచ్చిన నీటిని ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలో సలహాలు ఇవ్వాలన్నారు.

# 35లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

- కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ,





అనంత పురం బ్యూరో సెప్టెంబర్ 01 నేటి శుభోదయ : మూడు దశాబ్దాలకు పైగా ఉన్న సమస్యలకు రెండేళ్లలో పరిష్కారం చూపిస్తూ ముందుకు సాగుతున్నామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. నగరంలోని 34వ డివిజన్ మారుతి నగర్ లో ఆయన ఎన్టీఆర్ సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. మారుతి నగర్ లో నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఇంటింటికి కూటమి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం రుద్రంపేట పంచాయతీ విమలా ఫరూక్ నగర్ లో కూడా ఆయన పింఛన్లు అందజేశారు. లబ్ధిదారులతో మాట్లాడుతూ ప్రతి నెల ఇంటి వద్దకు వచ్చి పింఛన్లు అందిస్తున్నారాలేదా అని ఆరా తీశారు. లబ్ధిదారులు పింఛన్లు పంపిణీ పై హర్షం వ్యక్తం చేశారు. ఆల మూరురోడ్ లోని పీవీకేకే కళాశాల వద్ద 35లక్షల రూపాయలతో నిర్మించిన నూతన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో రుద్రంపేట పంచాయతీలో అనేక సమస్యలు నెలకొన్నాయన్నారు. వీటిని ప్రభుత్వంలో ఏరోజు పట్టించుకోలేదన్నారు. అంతే కాకుండా 30 నుంచి 35 ఏళ్ల సమస్యలకు ఈ రెండేళ్లలోనే పరిష్కారం చూపించామన్నారు. ఒక్క రుద్రంపేట పంచాయతీలోనే సుమారు 25 కోట్ల రూపాయలతో రోడ్లు, డ్రైనేజీలు ఇతర మౌలిక వసతులు కల్పించామన్నారు. వర్షాకాలంలో నడిమి వంకలో భారీగా నీరు చేరడం వలన రుద్రంపేటలో చాలా కాలనీలు నీట మునుగుతున్నాయన్నారు. దీనికి శాశ్వత పరిష్కారం చేసే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. నడిమి వంక, మరువ వంక ప్రొటెక్షన్ వాల్స్ కోసం 128 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు పంపామని.. త్వరలోనే ఆ నిధులు మంజూరు అవుతాయన్నారు. పనులు కూడా చేపడతామన్నారు. ఈ రెండేళ్లలోనే 4పంచాయతీల్లో 60 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు వివరించారు. ఎక్కడా రోడ్లు, డ్రైనేజీల సమస్య లేకుండా చేస్తున్నామని వివరించారు. మరోవైపు పింఛన్ల పంపిణీలో ప్రజల నుంచి ఎంతో సంతోషం కనిపిస్తోందని.. అయితే కొత్త పింఛన్లు కావాలని కూడా కొంతమంది అడుగుతున్నారన్నారు. త్వరలోనే మూడు లక్షల పింఛన్లు వస్తాయన్నారు. అర్హులు ఎవరైనా సరే పార్టీలకతీతంగా పింఛన్ల పంపిణీ ఉంటుందన్నారు. గత ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ మద్దతుదారులని చాలామందికి పింఛన్లు తొలగించారని విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందాలని తమకు ఆదేశాలు ఇచ్చారని దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. మరోవైపు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో గ్రామాల అభివృద్ధి వేగంగా సాగుతోందన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర సమగ్రాభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఎక్కడ ఏ సమస్య ఉన్నా..వెంటనే స్పందిస్తున్నారన్నారు. అభివృద్ధిలో ఎమ్మెల్యే దగ్గుపాటి వేగం చూపిస్తున్నారని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలిపారు.

# జాతీయ సరస్ మేళా నిర్వహణకు స్థల పరిశీలన



విజయవాడ, సెప్టెంబర్ 1 (నేటి శుభోదయ): విజయవాడలో అక్టోబర్ 8 నుంచి 22, 2026 వ తేదీ వరకు నిర్వహించనున్న జాతీయ సరస్ మేళా ఏర్పాట్లలో భాగంగా, కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీ కేశినేని శివనాథ్ మంగళవారం ప్రతిపాదిత ప్రాంగణమైన పున్నమిఘాట్, భవానిపురం సందర్శించి స్థల పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం. ధ్యానచంద్ర, పోలీసు కమిషనర్ రాజశేఖర్ బాబు అధికారులు పాల్గొన్నారు. జాతీయ సరస్ మేళాను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, స్థల విస్తీర్ణం, ప్రజల రాకపోకలు తదితర అంశాలను పరిశీలించారు. మేళాలో వివిధ రాష్ట్రాలకు చెందిన స్వయం సహాయక సంఘాల మహిళలు, కళాకారులు తమ ఉత్పత్తులను ప్రదర్శించి విక్రయించేందుకు స్టాళ్ల ఏర్పాటుకు తగిన ప్రణాళికలు రూపొందించాలని అధికారులు చర్చించారు. విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డాక్టర్ డి. చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ పి సత్యకుమారి, డీఆర్డీఏ పీడీ ఎన్వీ నాంచారావు, వీఎంసీ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ ఇంచార్జ్ గోపాల నాయక్, డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, ఆర్ యఫ్ ఒ రత్నబాబు, వెస్ట్ తహసీల్దార్ ఇస్మాయిల్ , పోలీస్ సిబ్బంది, తదితర్లు పాల్గొన్నారు.

# వాలీబాల్‌లో పేదకొడమగుండ్ల విద్యార్థిని ప్రతిభ

మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ సెప్టెంబర్ 01 నేటి శుభోదయ :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల అమరావతి ఛాంపియన్షిప్ క్రీడా పోటీలను నిర్వహించింది. ఇందులో భాగంగా బాలికల అండర్ 17 వాలీబాల్ పోటీల్లో కారంపూడి మండలం పేద కొదమగుండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని ఎరువ లక్ష్మీదేవిశ్రీ పల్నాడు జిల్లా జట్టుకు ద్వితీయ స్థానం రావడంలో అద్భుతమైన ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పూర్ణయ్య తెలిపారు. వాలీబాల్ జట్టును ద్వితీయ స్థానం రావడం లో కీలక పాత్ర పోషించిన విద్యార్థి మరియు శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు కాలేశ్వరావును ఉపాధ్యాయులతో పాటు, గ్రామస్తులు విద్యార్థిని విద్యార్థులు అభినందనలతో వెల్లువెత్తారు..

# సింగ్‌నగర్ ప్రాంతంలో ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్త తొలగింపునకు ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు




విజయవాడ, సెప్టెంబర్ 1 (నేటి శుభోదయ): విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాల మేరకు నగరంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరిచే చర్యల్లో భాగంగా మంగళవారం సర్కిల్--2 పరిధిలోని 60వ వార్డు వాంబే కాలనీ, సింగ్‌నగర్ యార్డ్ రోడ్ ఔట్‌ఫాల్ డ్రెయిన్ ప్రాంతంలో బయాలజిస్ట్ సూర్య నాయక్ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డ్రెయిన్ పరిసరాల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాచెదారం, ఇతర వ్యర్థాలను తొలగించారు. వ్యర్థాల తొలగింపునకు లాంగ్ ఆర్మ్ 245 సీసీ మెకానికల్ యంత్రాన్ని వినియోగించి డ్రెయిన్ పరిసరాలను శుభ్రం చేశారు. డ్రెయిన్‌లలో చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో, డ్రెయిన్‌లలో వేయకుండా నగరపాలక సంస్థ సిబ్బందికి సహకరించాలని సూచించారు. నగరంలో పారిశుద్ధ్య ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు వర్షపు నీటి పారుదల వ్యవస్థ సక్రమంగా పనిచేసేలా డ్రెయిన్‌లలో పేరుకుపోయిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించే చర్యలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

# ఆదివాసి మహిళ ఉయిక శిరీష హత్య హత్య చార నిందితులను కఠినంగా శిక్షించాలి

**- శిరీష కుటుంబాని ప్రభుత్వం ఆదుకోవాలి**

**- ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ నిర్వహించి నిందితులకు ఉరిశిక్ష విధించాలి**

చింతూరు, సెప్టెంబర్ 1, నేటి శుభోదయ : పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కేంద్రంలో ఆదివాసి గిరిజన సంఘాలు, ఉద్యోగ సంఘాలు హైదరాబాదులోని తుక్కుగూడ కార్పొరేట్ ఆసుపత్రిలో ఏఎన్ఎం గా విధులు నిర్వహించి రెస్ట్ తీసుకుంటున్న ఆదివాసి మహిళ శిరీష హత్య అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఆదివాసి జేఏసీ ఆదివాసీ గిరిజన సంఘం ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. సోమవారం నాడు చింతూరు కేంద్రంలో ఆదివాసి జేఏసీ గిరిజన సంఘం ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కేంద్రం హైదరాబాద్లో మహిళలకు రక్షణ కరువైందని మారుమూల ప్రాంతాల నుండి ఉపాధి కొరకు కుటుంబ పోసన కోసమై నగరానికి వెళ్తే పని ప్రదేశంలో వేధింపులు మరియు హత్యలు హత్యాచారాలు జరగడం చాలా దుర్మార్గం అని శిరీష పై అత్యాచార ఘటనపై నిందితులను ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కఠినంగా శిక్షించాలని మరియు మహిళలపై జరిగే ఘటనలపై శిక్షలు కఠిన తరం చేయాలని అన్నారు, ఈ ఘటన కేవలం ఒక ఆదివాసి మహిళపై కాదని సమాజంలోని మహిళలపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని ఈ విషయంపై ప్రభుత్వం కఠినంగా స్పందించాలని కుటుంబానికి 20 లక్షల నష్టపరిహారాన్ని అందించి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు ఇలాంటి ఘటనపై సమాజంలో అందరూ కఠినంగా వ్యవహరించాలని



సమాజంలో మద్యం మరియు డ్రగ్స్ విషయంపై కఠినంగా వ్యవహరించి బయట ప్రదేశంలో ఉన్న మహిళలకు రక్షణ కల్పించాలని అన్నారు హైదరాబాదులోని ప్రైమ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం సిబ్బందికి రక్షణ కల్పించే దాంట్లో నిర్లక్ష్యం ఫలితంగానే ఈ ఘటన జరిగిందని పని ప్రదేశంలో విశ్రాంతి గదులను ఏర్పాటు చేసి వారికి రక్షణ కల్పించాలని ఆ రకంగా చేయకపోవడం వల్లనే నిండు ప్రాణాలు బలి కావలసి వచ్చిందని తక్షణమే ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి ఈ ఘటనలో ఆసుపత్రి యాజమాన్యాన్ని కూడా నిందితులుగా చేర్చాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలోఆదివాసీ గిరిజన సంఘం నాయకులు సీసం సురేష్, ఆదివాసీ జేఏసీ నాయకులు జల్లి నరేష్, ఉద్యోగ సంఘాల నాయకులు పండా కృష్ణయ్య, తిమ్మ సాయి,తొడం దేశయ్య,మడివి రాధా,బొగ్గా ముత్తయ్య మొట్టుమ్ రాజయ్య, పొడియం రామకృష్ణ, మడివి రాజు, కారం. సాయి మడకం రమేష్ బంధం రాములమ్మ కాకా, రాజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మైలవరంలో రెండు గ్రామీణ ఆరోగ్య కేంద్రాల ప్రారంభం

**- ప్రజలకు మరింత చేరువలో మెరుగైన వైద్య సేవలు.**

**- ఎమ్మెల్యే వెంకట కృష్ణ ప్రసాదు**

విజయవాడ, సెప్టెంబర్ 1 (నేటి శుభోదయ): మైలవరం పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను మరింత చేరువ చేసేందుకు ఒక్కో కేంద్రానికి రూ. 36 లక్షల చొప్పున, మొత్తం 15వ ఆర్థికసంఘం నిధులు రూ. 72 లక్షల వ్యయంతో నిర్మించిన రెండు గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనాలను మైలవరం ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మంగళవారం ప్రారంభించారు. మైలవరం పట్టణంలోని దేవుడి చెరువు సమీపంలో సూరిబాబు పార్కు పక్కన రూ. 36 లక్షలతో నిర్మించిన గ్రామీణ ఆరోగ్య కేంద్రం, అలాగే 6వ వార్డులో పాత మసీదు పక్కన రూ. 36 లక్షల వ్యయంతో నిర్మించిన మరో గ్రామీణ ఆరోగ్య కేంద్ర భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రాథమిక వైద్య సేవలు వారి నివాస ప్రాంతాలకు సమీపంలోనే అందుబాటులో ఉండేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రాథమిక స్థాయిలోనే మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉంటే ప్రజలు చిన్నచిన్న ఆరోగ్య సమస్యల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గుతుందని పేర్కొన్నారు. ఈ గ్రామీణ ఆరోగ్య కేంద్రాల



ద్వారా సాధారణ వైద్య సేవలు, ప్రాథమిక చికిత్సలు, తల్లి-శిశు ఆరోగ్య సేవలు మరింత సులభంగా ప్రజలకు అందుతాయని అన్నారు. మైలవరం నియోజకవర్గ సమగ్రాభివృద్ధిలో భాగంగా రహదారులు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలతో పాటు వైద్య, విద్యా రంగాల అభివృద్ధికి కూడా ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులను కల్పిస్తూ మైలవరం పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా నిరంతరం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. రూ. 72 లక్షల వ్యయంతో నిర్మించిన ఈ రెండు గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు అందుబాటులోకి రావడంతో ఆయా ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు మరింత చేరువ కానున్నాయి. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# ఆదివాసి మహిళ ఉయిక శిరీష హత్య హత్య చార నిందితులను కఠినంగా శిక్షించాలి

**- శిరీష కుటుంబాని ప్రభుత్వం ఆదుకోవాలి**

**- ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ నిర్వహించి నిందితులకు ఉరిశిక్ష విధించాలి**



చింతూరు, సెప్టెంబర్ 1, నేటి శుభోదయ : పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కేంద్రంలో ఆదివాసి గిరిజన సంఘాలు, ఉద్యోగ సంఘాలు హైదరాబాదులోని తుక్కుగూడ కార్పొరేట్ ఆసుపత్రిలో ఏఎన్ఎం గా విధులు నిర్వహించి రెస్ట్ తీసుకుంటున్న ఆదివాసి మహిళ శిరీష హత్య అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఆదివాసి జేఏసీ ఆదివాసీ గిరిజన సంఘం ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. సోమవారం నాడు చింతూరు కేంద్రంలో ఆదివాసి జేఏసీ గిరిజన సంఘం ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కేంద్రం హైదరాబాద్లో మహిళలకు రక్షణ కరువైందని మారుమూల ప్రాంతాల నుండి ఉపాధి కొరకు కుటుంబ పోసన కోసమై నగరానికి వెళ్తే పని ప్రదేశంలో వేధింపులు మరియు హత్యలు హత్యాచారాలు జరగడం చాలా దుర్మార్గం అని శిరీష పై అత్యాచార ఘటనపై నిందితులను ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కఠినంగా శిక్షించాలని మరియు మహిళలపై జరిగే ఘటనలపై శిక్షలు కఠిన తరం చేయాలని అన్నారు, ఈ ఘటన కేవలం ఒక ఆదివాసి మహిళపై కాదని సమాజంలోని మహిళలపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని ఈ విషయంపై ప్రభుత్వం కఠినంగా స్పందించాలని కుటుంబానికి 20 లక్షల నష్టపరిహారాన్ని అందించి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు ఇలాంటి ఘటనపై సమాజంలో అందరూ కఠినంగా వ్యవహరించాలని సమాజంలో మద్యం మరియు డ్రగ్స్ విషయంపై కఠినంగా వ్యవహరించి బయట ప్రదేశంలో ఉన్న మహిళలకు రక్షణ కల్పించాలని అన్నారు హైదరాబాదులోని ప్రైమ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం సిబ్బందికి రక్షణ కల్పించే దాంట్లో నిర్లక్ష్యం ఫలితంగానే ఈ ఘటన జరిగిందని పని ప్రదేశంలో విశ్రాంతి గదులను ఏర్పాటు చేసి వారికి రక్షణ కల్పించాలని ఆ రకంగా చేయకపోవడం వల్లనే నిండు ప్రాణాలు బలి కావలసి వచ్చిందని తక్షణమే ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి ఈ ఘటనలో ఆసుపత్రి యాజమాన్యాన్ని కూడా నిందితులుగా చేర్చాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలోఆదివాసీ గిరిజన సంఘం నాయకులు సీసం సురేష్, ఆదివాసీ జేఏసీ నాయకులు జల్లి నరేష్, ఉద్యోగ సంఘాల నాయకులు పండా కృష్ణయ్య, తిమ్మ సాయి,తొడం దేశయ్య,మడివి రాధా,బొగ్గా ముత్తయ్య మొట్టుమ్ రాజయ్య, పొడియం రామకృష్ణ, మడివి రాజు, కారం. సాయి మడకం రమేష్ బంధం రాములమ్మ కాకా, రాజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కొండపల్లి సమగ్రాభివృద్ధికి రూ.100 కోట్లతో మౌలిక వసతులు. 2 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు




విజయవాడ, సెప్టెంబర్ 1 (నేటి శుభోదయ): కొండపల్లి మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా కోట్లాది రూపాయల నిధులతో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు మైలవరం ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వసంత వెంకట కృష్ణప్రసాదు తెలిపారు. మంగళవారం కొండపల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో సుమారు రూ. 2 కోట్ల విలువైన అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, రోడ్లు, కమ్ డ్రైన్లు, వీధి కుళాయిలకు మంచినీటి పైప్‌లైన్ల ఏర్పాటు వంటి పనులను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కొండపల్లి మున్సిపాలిటీగా రూపాంతరం చెందిన అనంతరం సరైన నిధుల లభ్యత లేకపోవడం, గత ప్రభుత్వ సహకారం అందకపోవడం వల్ల ఆశించిన స్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టలేకపోయామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గతంలో తాను ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులను సమీకరించి కొండపల్లి, ఇబ్రహీంపట్నం ప్రాంతాల్లో సుమారు రూ. 25 కోట్ల విలువైన డ్రైనేజీ పనులు చేపట్టి పూర్తి చేసినట్లు గుర్తుచేశారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ సహకారంతో కొండపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి కొత్త ఊపు వచ్చిందన్నారు. ఇటీవల జరిగిన సమావేశంలో కొండపల్లి మున్సిపాలిటీకి మూడు పథకాల కింద రూ. 96 కోట్ల నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. ఈ నిధుల్లో రూ. 25 కోట్లను ప్రత్యేకంగా డ్రైనేజీ నిర్మాణానికి వినియోగించనున్నట్లు చెప్పారు. మిగిలిన రూ. 71 కోట్లతో రోడ్లు, డ్రైన్లు, పార్కుల అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు వంటి మౌలిక వసతుల పనులకు పరిపాలనా అనుమతులు తీసుకుని వేగంగా పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ కేవలం 10 నుంచి 15 రోజుల్లో పరిపాలనా అనుమతులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించి నివేదికలు పంపాలని అధికారులు సూచించారని పేర్కొన్నారు. అదేవిధంగా డీఎంఎఫ్ నిధుల కింద మైలవరం నియోజకవర్గానికి సుమారు రూ. 9.50 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు పంపామని, వాటికి సంబంధించిన ఫైళ్లు కలెక్టర్ స్థాయిలో ఆమోద ప్రక్రియలో ఉన్నాయని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు తెలిపారు. కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గాజులపేట లేఅవుట్, కొండపల్లి లేఅవుట్, ఈలప్రోలు లేఅవుట్‌తో పాటు మైలవరంలోని పూరగూట లేఅవుట్‌లలో ప్రధాన రహదారుల నిర్మాణానికి ఒక్కో లేఅవుట్‌కు రూ. 40 లక్షల చొప్పున మొత్తం రూ. 1.60 కోట్ల నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఈ పనులకు వాస్తవానికి రూ. 60 లక్షల చొప్పున ప్రతిపాదనలు పంపినప్పటికీ, ప్రస్తుతం రూ. 40 లక్షల చొప్పున నిధులు మంజూరయ్యాయని చెప్పారు. మరో 10 నుంచి 15 రోజుల్లో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. కొండపల్లి పరిధిలోని ఆర్సీఎం కాలనీ, పుట్టలమ్మగట్టు వంటి ప్రాంతాల్లో ఇప్పటికే సుమారు 95 శాతం రోడ్ల నిర్మాణ పనులు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన ప్రాంతాల్లో కూడా రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. ముఖ్యంగా గాజులపేట లేఅవుట్, కొండపల్లి హౌసింగ్ లేఅవుట్ ప్రాంతాల్లో మిగిలిన అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు పేర్కొన్నారు. కొండపల్లి మున్సిపాలిటీలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను దాదాపు పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ప్రాంతాల వారీగా అవసరమైన పనులపై చర్చించి నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు. రూ. 100 కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి పనులు పూర్తయితే కొండపల్లి మున్సిపాలిటీలో రోడ్లు, డ్రైన్లు, మంచినీటి సదుపాయం, పార్కులు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించే అవకాశం ఉందన్నారు. మైలవరం నియోజకవర్గానికి ఇప్పటివరకు కేటాయించిన నిధులను సమర్థవంతంగా వినియోగించి అభివృద్ధి పనులు పూర్తి చేశామని ఎమ్మెల్యే తెలిపారు. గత రెండు సంవత్సరాల్లో ఎన్ఆర్ఈజీఎస్ నిధులను ఎన్టీఆర్ జిల్లాలో అత్యధికంగా వినియోగించడంతో పాటు, ఇతర నియోజకవర్గాల్లో వినియోగం కాని నిధులను కూడా తీసుకువచ్చి సుమారు రూ. 6 కోట్లతో అదనపు అభివృద్ధి పనులు చేపట్టామని పేర్కొన్నారు. డీఎంఎఫ్ నిధుల వినియోగంలో కూడా మైలవరం నియోజకవర్గం జిల్లాలో ముందంజలో ఉందన్నారు.

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .

# పెన్షన్ పంపిణీలో పాల్గొన్న చైర్పర్సన్ తుల్జాపూర్ స్వప్న






అనంత పురం సెప్టెంబరు 01 నేటి శుభోదయ : ఈరోజు సెప్టెంబర్ ఒకటవ తారీకు సందర్భంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో సచివాలయం సిబ్బందితో కలిసి పాల్గొన్న. ఆంధ్రప్రదేశ్ వీరశైవ లింగాయత్/లింగ బలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్, తెలుగు మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుల్జాపూర్స్వప్న. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు 2024 ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత నెరవేర్చడం జరిగిందన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్దే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యం అన్నారు.

# మారం మృతి పార్టీకి తీరని లోటు..!

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి





మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ సెప్టెంబర్ 01 నేటి శుభోదయ : ప్రముఖ వ్యాపారవేత్త, టీడీపీ సీనియర్ నాయకులు మారం ప్రసాద్ మృతి పార్టీకి తీరని లోటు అని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి విచారం వ్యక్తం చేశారు. మారం ప్రసాద్ మరణ వార్తను తెలుసుకున్న ఎమ్మెల్యే.., మంగళవారం స్థానిక అన్నపూర్ణ అపార్ట్మెంట్ నందు ఉంచిన ఆయన భౌతికాయానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించి, శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే వెంట టీడీపీ నాయకులు పంగులూరి అంజయ్య, పంగులూరి పుల్లయ్య, కజ్జం సైదయ్య, కొమెర దుర్గారావు, కంభంపాటి అనిల్ కుమార్, జూలకంటి అక్కిరెడ్డి, సుబాని,జానీ తదితరలు ఉన్నారు.

# వెల్దుర్తి మండల సమగ్రాభివృద్దే ధ్యేయం..!

**- లావు, జూలకంటి సుడిగాలి పర్యటన..!**

**- రూ.4.20 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు..!**

మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ సెప్టెంబర్ 01 నేటి శుభోదయ : మాచర్ల నియోజకవర్గంలో అత్యంత వెనుకబడిన వెల్దుర్తి మండల సమగ్ర అభివృద్దే కూటమి ప్రభుత్వ చేయమని నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. మంగళవారం మండల పరిధిలో ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా ఉప్పలపాడు గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య ఆరోగ్యశాఖ ద్వారా రూ. 55 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం వెల్దుర్తి గ్రామంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల నందు విద్యార్థుల కోసం రూ. 3.15 కోట్లతో నిర్మించిన వసతి గృహం, కంప్యూటర్ ల్యాబ్, గ్రంథాలయం, క్రాఫ్ట్ భవనాలను ప్రారంభించారు. పాఠశాల నందు వసతులను, విద్యార్థులకు అందుతున్న విద్యపై సమీక్షించారు. ఆ తర్వాత మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో రూ. 55 లక్షలతో నూతనంగా నేర్పించిన ఐటీడీఏ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం జిల్లా పరిషత్తు హై స్కూల్ నందు నూతనంగా ఏర్పాటు చేస్తున్న మహాత్మా జ్యోతిబాపూలే బీసీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల తాత్కాలిక భవనాలను ప్రారంభించారు.

అనంతరం పాఠశాల ప్రాంగణంలో జరుగుతున్న వసతి గృహ నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలకు ఎమ్మెల్యే జూలకంటి ఆధ్వర్యంలో ప్రజలు గజమాలతో బ్రహ్మరథం పట్టారు. డీజే మోతలు, నత్యాలు నడుమ సాదారంగా ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కుర్రి శివారెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు కళ్ళం రామంజి రెడ్డి, ఎంపీపీ సంజీవరెడ్డి, జూలకంటి చిరంజీవి రెడ్డి, యువ నాయకులు జూలకంటి అక్కిరెడ్డి, కేశిరెడ్డి హనిమిరెడ్డి, వెంకటరెడ్డి,శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తి మండల సమగ్రాభివృద్దే ధ్యేయం..!

**- లావు, జూలకంటి సుడిగాలి పర్యటన..!**

**- రూ.4.20 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు..!**



మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ సెప్టెంబర్ 01 నేటి శుభోదయ : మాచర్ల నియోజకవర్గంలో అత్యంత వెనుకబడిన వెల్దుర్తి మండల సమగ్ర అభివృద్దే కూటమి ప్రభుత్వ చేయమని నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. మంగళవారం మండల పరిధిలో ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా ఉప్పలపాడు గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య ఆరోగ్యశాఖ ద్వారా రూ. 55 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం వెల్దుర్తి గ్రామంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల నందు విద్యార్థుల కోసం రూ. 3.15 కోట్లతో నిర్మించిన వసతి గృహం, కంప్యూటర్ ల్యాబ్, గ్రంథాలయం, క్రాఫ్ట్ భవనాలను ప్రారంభించారు. పాఠశాల నందు వసతులను, విద్యార్థులకు అందుతున్న విద్యపై సమీక్షించారు. ఆతర్వాత మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో రూ. 55లక్షలతో నూతనంగా నేర్పించిన ఐటీడీఏ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు.

# ఆరాచకం వద్దు.. అభివృద్దే ముద్దు..!

**-రెంటాలలో ఘనంగా ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ**

**-ముఖ్య అతిధులుగా లావు, జూలకంటి**





మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ సెప్టెంబర్ 01 నేటి శుభోదయ : అరాచకం వద్దు.., అభివృద్దే ముద్దు అని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పిలుపునిచ్చారు.

మంగళవారం రెంటాల గ్రామంలో టీడీపీ శ్రేణులు ఏర్పాటు చేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు నూతన విగ్రహాన్ని ఎంపీ, ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులపై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఫ్యాక్షన్ ను వీడి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలపై యువత దృష్టి సారించాలని కోరారు. గొడవలకు దిగితే, కుటుంబాలున రోడ్డు పాలు అవుతాయని హితువు పలికారు. విగ్రహాలు పెట్టడంతోపాటు మహనీయుల ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చపారపు అబ్బిరెడ్డి, గొంటు సుమంత్ రెడ్డి, మున్నా ప్రభు రాజు,మందలపు హనిమిరెడ్డి, రామకృష్ణ, పేరం సీతమ్మ, పేరం సర్వారెడ్డి,శేరెడ్డి ప్రదీప్ రెడ్డి, గొంటు మల్లేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విశాఖపట్నం నగరంలోని స్పా / మసాజ్ సెంటర్లపై ప్రత్యేక తనిఖీలు








విశాఖపట్నం జిల్లా నేటి శుభోదయ సెప్టెంబర్ : 01 విశాఖ నగరంలో స్పా / మసాజ్ సెంటర్లు నిబంధనలను పాటిస్తున్నాయా లేదా తెలుసుకోవడానికి, అలాగే ఎలాంటి అక్రమ కార్యకలాపాలు జరగకుండా చూడడానికి విశాఖపట్నం సిటీ పోలీసులు 30.08.2026న నగరంలోని స్పా / మసాజ్ సెంటర్లపై ప్రత్యేక తనిఖీలు మరియు దాడులు నిర్వహించారు.

ఈ తనిఖీల్లో స్పా / మసాజ్ సెంటర్లకు అవసరమైన లైసెన్సులు, అనుమతులు, ఫైర్ సేఫ్టీ, ఆరోగ్యం మరియు పరిశుభ్రత, సిబ్బంది వివరాలు, రికార్డులు మరియు ఇతర అవసరమైన పత్రాలను పరిశీలించారు.

ఈ ప్రత్యేక తనిఖీల కోసం 54 పోలీసు బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న స్పా / మసాజ్ సెంటర్లపై ఒకేసారి తనిఖీలు నిర్వహించాయి.

తనిఖీల వివరాలు :

నగరంలో మొత్తం 121 స్పా / మసాజ్ సెంటర్లను తనిఖీల కోసం గుర్తించారు.

తనిఖీల సమయంలో కొన్ని స్పా / మసాజ్ సెంటర్లలో లైసెన్సులు మరియు అనుమతులు, ఫైర్ సేఫ్టీ, ఆరోగ్యం మరియు పరిశుభ్రత, అవసరమైన పత్రాలు, శిక్షణ పొందిన సిబ్బంది, రికార్డుల నిర్వహణ తదితర అంశాల్లో లోపాలు గుర్తించారు.

నిబంధనలు పాటించని స్పా / మసాజ్ సెంటర్లపై సంబంధిత శాఖలతో కలిసి చట్టప్రకారం చర్యలు తీసుకోనున్నారు.

మియామి ఆయుర్వేదిక్ థాయ్ స్పాలో అనుమానాస్పద కార్యకలాపాలు

ఈ తనిఖీలలో గాజువాక, చిన్న గంట్యాడలోని మియామి ఆయుర్వేదిక్ థాయ్ స్పాలో అనుమానాస్పద కార్యకలాపాలు గుర్తించారు. అక్కడ వ్యభిచారానికి సంబంధించిన కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తించారు.

ఆ స్పాలో తనిఖీ సమయంలో 04 మంది బాధితులు మరియు 03 మంది పురుషులు ఉన్నట్లు గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకుని తదుపరి చట్టపరమైన చర్యల కోసం గాజువాక పోలీస్ స్టేషన్కు అప్పగించారు. ఈ ఘటనపై గాజువాక పోలీస్ స్టేషన్లో క్రైమ్ .నెంబర్ .329/2026గా బి ఎన్ ఎస్ సెక్షన్లు 143(2), 144(2) ఆర్ / డబ్ల్యు 3(5) మరియు ఐటీపీ యాక్ట్ సెక్షన్లు 3(1), 4(1), 5(1)(ఏ ) కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతోంది.

స్పా / మసాజ్ సెంటర్ల నిర్వాహకులకు పోలీసుల సూచనలు :

స్పా / మసాజ్ సెంటర్ల నిర్వాహకులు తప్పనిసరిగా అన్ని చట్టాలు మరియు నిబంధనలను పాటించాలని విశాఖపట్నం సిటీ పోలీసులు సూచించారు.

వారు తప్పనిసరిగా:

అన్ని లైసెన్సులు మరియు అనుమతులు కలిగి ఉండాలి.

ఫైర్ సేఫ్టీ, ఆరోగ్యం మరియు పరిశుభ్రత నిబంధనలు పాటించాలి.

శిక్షణ పొందిన సిబ్బందిని మాత్రమే నియమించాలి.

కస్టమర్ రికార్డులు మరియు రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలి.

రేటు జాబితా, నియమాలు మరియు అత్యవసర ఫోన్ నంబర్లను అందరికీ కనిపించేలా ప్రదర్శించాలి.

లీజు / యాజమాన్య పత్రాలను సక్రమంగా ఉంచుకోవాలి.

స్పా / మసాజ్ సెంటర్లను ఎలాంటి అక్రమ కార్యకలాపాలకు ఉపయోగించకూడదు.

అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు :

స్పా / మసాజ్ సెంటర్ల పేరుతో ఎలాంటి అక్రమ కార్యకలాపాలను విశాఖపట్నం సిటీ పోలీసులు అనుమతించరు.

నిబంధనలు ఉల్లంఘించినా, వ్యభిచార కార్యకలాపాలకు పాల్పడినా లేదా ఇతర అక్రమ కార్యకలాపాలు నిర్వహించినా, సంబంధిత నిర్వాహకులు మరియు బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారు.

స్పా / మసాజ్ సెంటర్ల నిర్వాహకులు తమ వద్ద ఉన్న లోపాలను వెంటనే సరిచేసుకుని, అన్ని నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి.నగరంలో ప్రజల భద్రతను కాపాడేందుకు మరియు అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు విశాఖపట్నం సిటీ పోలీసులు ఇలాంటి ప్రత్యేక తనిఖీలను ఇకపై కూడా కొనసాగిస్తారు.

# భవన నిర్మాణదారులకు కూటమి సర్కార్ గుడ్‌న్యూస్..

**- భవనాల తనిఖీల్లో మూడంచెల విధానం..**
**- పారదర్శక పాలనకు పెద్దపీట.. చంద్రబాబు నిర్ణయంతో భవన నిర్మాణదారులకు ఊరట**
**- టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు**

విశాఖపట్నం, జిల్లా నేటి శుభోదయ సెప్టెంబర్ : 01 సామాన్యులు, మధ్యతరగతి కుటుంబాలు సొంతింటి కలను సాకారం చేసుకునే క్రమంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను తొలగిస్తూ, భవన నిర్మాణ అనుమతులు, తనిఖీల ప్రక్రియలో పారదర్శకతను తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. భవనాల తనిఖీలు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ (ఓసీ) మంజూరు ప్రక్రియలో నూతన మూడంచెల విధానాన్ని ప్రవేశపెట్టడం ద్వారా అవినీతికి, అనవసర జాప్యానికి అడ్డుకట్ట వేస్తున్నారని తెలిపారు. ఈ సంస్కరణల అమలులో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ చొరవ అభినందనీయమని, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారం ప్రశంసనీయమని పల్లా పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి టీడీపీ, జనసేన, బీజేపీ భాగస్వామ్య పక్షాల సమన్వయంతో ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన సుపరిపాలన అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని పల్లా తెలిపారు. నూతన విధానంలో భవనాల విస్తీర్ణాన్ని బట్టి లెవెల్-1, లెవెల్-2, లెవెల్-3 అధికారులకు స్పష్టమైన బాధ్యతలు అప్పగించడం, లెవెల్-3 అధికారిని 'కన్ఫర్మింగ్ అథారిటీ'గా నియమించడం ద్వారా బాధ్యతలను నిర్దేశించారని అన్నారు. ఓసీ కోసం దస్త్రాలు అనేక మంది అధికారుల టేబుళ్ల చుట్టూ తిరుగుతూ జాప్యానికి గురయ్యే పరిస్థితికి ఈ విధానం తెరదించనుందని చెప్పారు.



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో, బీజేపీ భాగస్వామ్యంతో కూడిన ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో వ్యవస్థలను ప్రక్షాళన చేస్తూ అభివృద్ధి, పారదర్శక పాలనకు పెద్దపీట వేస్తోందని పల్లా కొనియాడారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధానాలను సరిచేస్తూ, ప్రభుత్వ సేవలను మరింత సులభతరం చేసేందుకు వరుస సంస్కరణలు చేపడుతున్నామని తెలిపారు. భవన నిర్మాణదారులను వేధిస్తూ లంచాలు డిమాండ్ చేసే కొంతమంది అధికారుల తీరుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం గట్టి హెచ్చరికగా నిలుస్తుందని పల్లా అన్నారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో సామాన్యులు, మధ్యతరగతి కుటుంబాలు, నిర్మాణదారులకు ఎంతో ఊరట లభిస్తుందని తెలిపారు. అభివృద్ధికి ఆటంకంగా ఉన్న అవినీతి, అనవసర జాప్యాలను తొలగించి.. ప్రజలకు స్నేహపూర్వకమైన, పారదర్శకమైన పాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు.



# ప్రజారోగ్యం, పాదర్శక పాలనే ధ్యేయం..!

**- ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి**
**- రూ.98 లక్షల నిధులతో నిర్మించిన భవనాలు ప్రారంభం..!**

మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ సెప్టెంబర్ 01 నేటి శుభోదయ : ప్రజారోగ్యం, పారదర్శక పాలనే కూటమి ప్రభుత్వ ధ్యేయమని నరసరావుపేట పార్లమెంటు సభ్యులు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు. మంగళవారం మండల పరిధిలో ఎంపీ, ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా నాగులవరం పంచాయతీ పరిధిలోని చెంచు కాలనీ నందు రూ. 55 లక్షల నిధులతో ఐటీడీఏ శ్రీశైలం వారు నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం కొప్పునూరు గ్రామంలో రూ. 43.6 లక్షల నిధులతో నిర్మించిన స్వర్ణ గ్రామ కార్యాలయాన్ని ప్రారంభించి, ప్రజలకు అందిస్తున్న సేవలపై సిబ్బందితో ముఖాముఖి నిర్వహించారు. సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేర్చే బాధ్యతను స్వర్ణ గ్రామ సిబ్బంది తీసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గుండాల లక్ష్మీ శ్రీనివాస్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు వీరాస్వామి, కొల్లూరి వెంకట్రామయ్య, వస్తపూరి శ్రీరామూర్తి, గొట్టిముక్కల బాబు, శీలం బైయమ్మ, గండిబోయిన వెంకటేశ్వర్లు, డీలర్ వెంకటేశ్వర్లు,వట్టికుండ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# చేతగాని ప్రభుత్వం గద్దె దిగాలి....

**- ఏపీలో రాష్ట్రపతి పాలన విధించాలి**
**- ప్రజలను రోడ్డున నిలబెట్టిన రాష్ట్ర ప్రభుత్వం**
**- నిత్యవసర వుస్తువుల ధరల పై నియంత్రణ ఎక్కడ**
**- ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఏపీలోనే అధిక ధరలు**
**- మరోసారి ప్రజలను మోసం చేసిన చంద్రబాబు**
**- ఆర్థిక భారంతో ప్రజల జీవితాలు అస్తవ్యస్తం**
**- వాసుపల్లి గణేష్ కుమార్**



విశాఖపట్నం జిల్లా నేటి శుభోదయ సెప్టెంబర్ : 01 ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటాయని, దీంతో పెరిగిన ఆర్థిక భారంతో ప్రజల జీవితాలు అస్తవ్యస్తంగా మారాయని, దీనికి కూటమి ప్రభుత్వమే కారణమే విశాఖ దక్షిణ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ధ్వజమెత్తారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరల పై జీవీఎంసీ గాంధీ విగ్రహం ఆయన ఆధ్వర్యంలో వినూత్న నిరసన కార్యక్రమం చేపట్టారు. కూరగాయలు, కాయగూరలు, కోళ్లతో ప్రదర్శన చేపడుతూ తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజలను రోడ్డున పడేస్తుందని దుయ్యబట్టారు. ఇచ్చిన హామీలను సక్రమంగా అమలు చేయకపోగా, నిత్యావసర వస్తువుల ధరలు మరింత పెరగడానికి కారణమైందని మండి పడ్డారు. పక్క రాష్ట్రం తెలంగాణాతో పోల్చితే ఇక్కడ ప్రతీది కూడా నాలుగు రెట్లు అధిక ధరలు ఉన్నాయని ఆరోపించారు. ధరలను నియంత్రించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. పప్పు, ఉప్పు, బియ్యం, నూనె, కాయగూరలు, ఆకు కూరలు, మాంసం ఇలా ప్రతీది కూడా ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నారని అన్నారు. పెరిగిన ధరలతో సామాన్యుడి పై మరింత ఆర్థిక భారం పెరిగిందని చెప్పారు. పెరిగిన ధరలు కారణంగా ఒక కుటుంబానికి నెలకు సుమారు రూ.12 వేలు అదనంగా ఖర్చు అవుతుందని తెలిపారు. నెలసరి సరుకులు కోసం అప్పులు చేయాలిసిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. నెలకు వచ్చే జీతం కంటే ఇంటి నెలసరి ఖర్చులే ఎక్కువగా ఉన్నాయని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఆదాయానికి మించి అప్పులు చేసి ఎలా ఖర్చు చేస్తున్నాడో అదే పరిస్థితి సామాన్యుడికి వచ్చిందన్నారు. ప్రజల కష్టాలను పట్టించుకోని ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక దద్దమ్మ అని ఎద్దేవా చేసారు. లిప్రజలు సరిగా కడుపు నిండా భోజనము చేయలేని పరిస్థితికి తీసుకు వచ్చింది చంద్రబాబే అని మండిపడ్డారు. ఇటువంటి అత్యవసర పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడిందని, కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి, ఏపీలో రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చాక కూటమి ప్రభుత్వం ప్రజలకు పెద్దగా చేసిందేమీ లేదన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలోనే ప్రజలకు మంచి జరిగిందని చెప్పారు. ఇటువంటి ప్రభుత్వం మాకు వద్దని అన్నారు. ప్రజల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం అధికారంలో ఉన్న లేకున్నా ఒకటే అని అన్నారు. రోజు రోజుకు ధరలు పెరిగి ,పెరిగిన ధరలు మరింత భారం కావడంతో , ప్రజలు దీని పై గగ్గోలు పెడుతున్న ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లుగా కూడా లేదన్నారు.

# పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి: బీజేపీ నాయకులు



యాడికి సెప్టెంబర్ 01 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండల కేంద్రంలో మంగళవారం మండల బీజేపీ అధ్యక్షులు పొట్టే గంగాధర్ అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ఇంచార్జీ చంద్రప్ప, రాష్ట్ర ప్రత్యేక ఆహ్వానితులు అంకాల్ రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి, తాడిపత్రి ఇంచార్జీ అశోక్ రెడ్డి, బిజెవైఎమ్ కడప జిల్లా ఇంచార్జ్ పోతుల గంగాధర్ యాదవ్, చౌదయ్య, పందు జయలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలో పార్టీ బలోపేతం, జనతా వారధి కార్యక్రమం అమలు మరియు రాబోయే కార్యాచరణ ప్రణాళికపై విస్తృతంగా చర్చించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి ఫలాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేంద్ర, బిజెపి నాయకులు మంజునాథ్ గౌడ్, నగరూరు నాగేంద్ర చౌదరి, రామకృష్ణ, ఆదంబి, గిరిప్రసాద్ శంకర్, వేణుగోపాల్, నల్లప్ప, సాయిరాం, సుధాకర్, రమణ, శంకర్, మహేంద్ర, సురేష్, ఓబన్న, రాముడు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్ లేకుండా రోడ్డెక్కితే చర్యలు తప్పవు!

**- ఇందుకూరు వద్ద దేవీపట్నం ఎస్ఐ కె. షరీఫ్ వాహన తనిఖీలు.. అతివేగం, మద్యం సేవించి డ్రైవింగ్‌పై హెచ్చరిక**

నేటి శుభోదయం దేవీపట్నం, సెప్టెంబర్ 1: కె ప్రకాశరావు : రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా దేవీపట్నం పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలం ఇందుకూరు గ్రామం సమీపంలోని ప్రధాన రహదారిపై దేవీపట్నం ఎస్ఐ కె. షరీఫ్ ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఎస్ఐ సూచించారు. హెల్మెట్ ధరించడం కేవలం నిబంధన కాదని.. ప్రమాద సమయంలో ప్రాణాలను కాపాడే రక్షణ కవచమని పేర్కొన్నారు. అతివేగమే అనేక రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమవుతోందని, వాహనదారులు వేగాన్ని నియంత్రించుకుని ప్రయాణించాలని సూచించారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల డ్రైవింగ్‌పై నియంత్రణ కోల్పోయే ప్రమాదం ఉందని, డ్రింక్ అండ్ డ్రైవ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించవద్దని సూచించారు. వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలను వెంట ఉంచుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ రహదారి భద్రతను బాధ్యతగా తీసుకోవాలని ఎస్ఐ కె. షరీఫ్ కోరారు. ఒక్కరి నిర్లక్ష్యం కుటుంబం మొత్తాన్ని విషాదంలోకి నెట్టే అవకాశం




ఉందని.. క్షణిక వేగం కంటే ప్రాణం ఎంతో విలువైనదని వాహనదారులకు అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యల్లో భాగంగా వాహన తనిఖీలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దేవీపట్నం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెన్షన్ల పంపిణీ - సాగర్ నగర్



విశాఖపట్నం జిల్లా నేటి శుభోదయ సెప్టెంబర్ : 01 సాగర్ నగర్ లో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ మంగళవారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ ప్రజాసంక్షేమానికి పెద్దపీట వేస్తూ ప్రతి నెల క్రమం తప్పకుండా పెన్షన్లు అందిస్తున్నామని చెప్పారు. ధనిక రాష్ట్రాలైన మహారాష్ట్ర, తమిళనాడు, గుజరాత్ లలో కూడా పెన్షన్ రూ.2 వేల లోపే ఇస్తుండగా.. ఆంధ్రప్రదేశ్ లో రూ.4 వేల నుంచి రూ.15 వేలు అందజేస్తున్నామని వివరించారు. సంక్షేమంతో పాటు అభివృద్ధికి ప్రభుత్వం విశేష ప్రాధాన్యమిస్తోందని చెప్పారు. గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ఐటీ కంపెనీల సహా అనేక టూరిజం, హౌసింగ్ ప్రాజెక్టులు వస్తున్నాయని తెలిపారు. జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, కూటమి నాయకులు చెట్టుపల్లి సన్యాసిరావు, శాఖారి శ్రీనివాస్, లొడగల అప్పారావు, సారిపల్లి శ్రీనివాస్, మంగాదేవి, దొరబాబు, పాసి నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.